RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 39 పేజీలు: 08 గురువారం 24 జులై 2025

# కేంద్రం మెడలు వంచుతాం..

## బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం



ప్రజా గొంతుక డెస్క్ కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి. కులగణన దేశానికే రోల్ మోడల్ అని చెప్పారు.బీసీ రిజర్వేషన్ల బిల్లుపై బీజేపీ వితాడవాదం చేస్తుందన్నారు సీఎం రేవంత్. అసెంబ్లీలో బిల్లుకు బీజేపీ మద్దతు తెలిపిందని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాత్రం విడ్డూరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముస్లిం రిజర్వేషన్లు తొలిగించాలని కుట్రచేస్తున్నారని సీఎం ఆరోపించారు. తాము రాజ్యాంగానికి లోబడే రిజర్వేషన్లు పెంచాలని అనుకుంటున్నామని తెలిపారు. రేపు రాహుల్ గాంధీ, ఖర్గేలను కలిసి కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చిస్తామన్నారు. కేంద్రం మెడలు వచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని తెలిపారు.

# గ్లోబల్ గేట్వే ఏపీ

ప్రజా గొంతుక డెస్క్ అంతర్జాతీయ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గేట్వేగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. తూర్పు తీరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్.. ఉత్తర-దక్షిణ భారతాలకు వారధిగా నిలుస్తోందన్నారు. ఏపీని సందర్శించిన తర్వాతే భారత్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు.




# తెలంగాణకు సోలార్ బూస్ట్

ప్రజా గొంతుక డెస్క్ రైతుల భవిష్యత్తు కోసం, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం.. సాగుకు సౌరశక్తే మార్గం అంటూ కేంద్ర గనుల, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన ప్రకారం%ౌ% వివిధ వ్యవసాయ భూముల్లో గ్రిడ్కి అనుసంధానమైన సోలార్ పవర్ ప్లాంట్లు, స్వతంత్రంగా పనిచేసే సౌర వ్యవసాయ పంపులు, గ్రిడ్తో అనుసంధానమైన సోలార్ పంపులను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు శక్తి భద్రత, నీటి భద్రత, ఆదాయ వృద్ధి, డీజిల్ ఆధారిత వ్యవసాయంపై ఆధారాన్ని తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం వంటివి ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నట్టు' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# మహాలక్ష్మి'తో లాభాల్లోకి ఆర్టీసీ

ప్రజా గొంతుక డెస్క్ ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాతఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని, మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను రూ. 6680 కోట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించింది. ఈసందర్భంగా ప్రసంగిస్తూ భవిషత్ లో కూడా చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని, వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసేస్థాయికిఎదిగిందన్నారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియో 62 శాతం ఉంటే ఇప్పుడు 97 శాతంకి పెరిగిందని అన్నారు.





# సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజా గొంతుక డెస్క్ అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని హెూం మంత్రి అనిత పేర్కొన్నారుఅర్హులైన రైతులందరి అకౌంట్లలో అన్నదాత సుఖీభవ సొమ్ములు జమ అవుతాయని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఆగస్టు 15 నుంచి ప్రారంభం కాబోతుందన్నారు.





# నకిలీ రాయబార కార్యాలయం

ప్రజా గొంతుక డెస్క్ నకిలీ ఫొటోలు, నకిలీ ఐడెంటిటీ కార్డులు చూపిస్తూ ఖరీదైన కార్లు, హంగూ ఆర్భాటాలతో ఏకంగా ఉనికిలో లేని దేశ రాయబార కార్యాలయాన్నే తెరచి పలువురిని మోసగించిన వ్యక్తిని యూపీలోని ఘజియాబాద్లో పోలీసులు అరెస్ట్ చేశారు

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన ప్రభాకర్రావు



ప్రజా గొంతుక డెస్క్ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్రావు సుప్రీంకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు.కేసు దర్యాప్తుపై సిట్ అధికారులు మీడియాకు లీకులు ఇస్తున్నారని, ఇవ్వకుండా చూడాలని కో రారు. తనకు గతంలో ప్రభుత్వం క ల్పించిన బుల్లెట్ప్రూఫ్ వాహనంతోపాటు భద్రతా సిబ్బందిని తొలగించారని, ఇది తన భద్రతకు ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. మరోవైపు ప్రభాకర్రావుకు ఇచ్చిన రిలీఫ్ను కొట్టివేయాలని కోరిన పోలీసులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# హాస్టళ్లలో స్టీల్ పాత్రల్లోనే వండాలి



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో అల్యూమినియం పాత్రలకు బదులు స్టీల్ పాత్రల్లో వంటలు వండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు హాస్టళ్లను తనిఖీ చేస్తానని చెప్పారుపీహెచ్సీ వైద్య బృందం 15 రోజులకోసారి ప్రతి హాస్టల్ను సందర్శించి, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జూలై 2025

## వ్యవసాయేతర అవసరాలకు యూరియాను ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి...




నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి (నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ జులై: 23 నల్గొండ జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఉద్ఘాటించిన ప్రకారం వ్యవసాయేతర అవసరాలకు యూరియాను ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయిని యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించే దుకాణ యజమానులు, ఇతరులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అదనంగా,ఆమె ఎరువుల సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ (18004251442)తో పాటు "ఎరువుల ఫిర్యాదుల కేంద్రం"ని ప్రారంభించారు.



## మరోసారితెరుచుకున్నశ్రీశైలంగేట్లు

ప్రజా గొంతుక డెస్క్: న్యూస్: జులై:23 ఆంధ్రప్రదేశ్ : శ్రీశైలం వెళ్లే భక్తులకు అధికారులు గుడ్‌న్యూస్ చెప్పారు. శ్రీశైలం బ్యారేజ్‌కు వరద ఎక్కువగా వస్తుండటంతో మరోసారి మంగళవారం మధ్యాహ్నం 1 గంటలకు శ్రీశైలం గేట్లను ఎత్తినట్లు వెల్లడించారు. దీంతో కొంతమంది పర్యటకులు డ్యామ్ అందాలను చూడటానికి తరలివస్తున్నారు.ప్రస్తుతం శ్రీశైలం ఎగువన ఉన్న జూరాల, సుంకేసుల జలాశయం గేట్లు ఎత్తడంతో భారీ వరద వస్తుంది. ఎగువ నుంచి ఇన్ ఫ్లో 1,03,587 క్యూసెక్కుల వరద వస్తుంది.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ప్రభుత్వం పట్టించుకోవాలి



బిజెపి జిల్లా నాయకుడు బాల్ రాజ్ ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై23//పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు బాల్ రాజ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.పదవి విరమణ పొందిన తర్వాత ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులు రాకపోవడం వల్ల చాలా మంది పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో మందికి విద్యాబుద్దులు నేర్పి విద్యార్థులను తీర్చి దిద్దిన గురువులు నేడు వారి పిల్లలను చదించలేక,ఫీజులు కట్టలేక పెళ్లిళ్లకు వచ్చిన పిల్లలు ఉన్న ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు సకాలంలో రాకపోవడం వల్ల కన్నీటి పర్యంతం అవుతున్నారని ఆయన తెలిపారు. పదవి విరమణ పొంది చాలాకాలం గడచినప్పటికీ ప్రభుత్వం నుండి రావాల్సిన డబ్బులు రాకపోవడం వల్ల కొట్టుమిట్టాడుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే వారికి డబ్బులు ఇప్పించాలని కోరారు

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడన్న ఎమ్మెల్యే



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ ఆక్సిజన్ పార్క్ వద్ద రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పచ్చదనం పెంపొందించినపుడే సమృద్ధిగా వర్షాలు, వాతావరణ సమతుల్యత ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ఎండి. అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర అశోక్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, రాములు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, హమీద్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, సాధు యాదవ్, సంధ్యా రెడ్డి, మామీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్ స్టాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేకూనశ్రీశైలం గౌడ్




ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ ఎచ్ఎఎల్ కాలనీలో కీ.శే.దుందుముల్ల రాధమ్మ, కీ.శే.లక్ష్మి నారాయణ రెడ్డి, కీ.శే.దుందుముల్ల వెంకట రంగా రెడ్డి ల జ్ఞాపకార్థంగా దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి నిర్మించిన నూతన బస్ స్టాప్ ను మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై తన చేతుల మీదిగా నూతన బస్ స్టాప్ ను ప్రారంభించారు.అనంతరం ఎచ్ఎఎల్ కాలనీవాసులకు, వృద్దులకు, విద్యార్థులకు అందరికి అందుబాటులో ఈ నూతన బస్ స్టాప్ నిర్మించిన ఇంద్రసేనా రెడ్డి ని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, ఆర్.బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, అముర ఇంద్రసేన గుప్తా, డి.లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీరాములు,యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి,వర్మ, యాంసాగర్, గౌరిశెట్టి శివ, హఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, ఏశ్వంత్ రెడ్డి లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగల అరెస్టు...




ఏడాదికాలంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఆ నలుగురు...నల్లగొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్:జులై:23 అంతర్ జిల్లా దొంగల అరెస్టు...ఏడాదికాలంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఆ నలుగురు...వారి వద్ద నుండి 20 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం...సుమారు 25 లక్షల విలువ సొత్తు...వీరు చేసే దొంగతనాలు ఎలా చేస్తారో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..!దొంగిలించిన బైక్ తో దొంగతనం చేస్తారు ఆపై దగ్గరలో ఆ బైక్ ని వదిలేస్తారు...మళ్లీ దొంగలించిన బైక్ తో పరారవుతారు వీరి చరిత్ర అంతా ఇంతా కాదు..వీరి ముఠాలో సభ్యుడు ప్రస్తుతం జైల్లోనే ఉన్నాడు...ఇద్దరు నేరస్తులు పరార్ పట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న పోలీసులు...ప్రత్యేక బృందాలతో వారిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపిన పోలీసులు....రెండున్నర కేజీల వెండి అందులో చెంబుపళ్లెం దేనిని వదలని దొంగలు...నల్లగొండలో లాడ్జి కొచ్చి దొరికిపోయారు....ఇట్టి కేసును నల్గొండ- డి.ఎస్.పి కే.శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ- టు టౌన్ సర్కిల్ సీఐ%యా%.రాఘవ రావు ఆద్వర్యంలో, చాకచక్యంగా వ్యవహరించి కేసులు చేదించిన నల్గొండ- టు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వై.సైదులు,నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు మరియు హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు,కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి, శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా యస్పీ అబినంధించి రివార్డ్ లు అందజేశారు..

## పేదల ఆశగా సీఎం సహాయనిధి



మురళీకృష్ణ కృషితో ఆర్థిక సహాయం అందిన విశ్వనాథం, వెంకటేష్‌కి సేవా మూర్తిగా నిలుస్తున్న మురళీకృష్ణకు స్థానికుల నుంచి ప్రశంసల జల్లు రాజేంద్రనగర్, జూలై 23 (ప్రజా గొంతుక ప్రతినిధి )ఆర్థికంగా వెనుకబడినవారి కోసం ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారుతోంది. శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులోని పోచమ్మ బస్తికి చెందిన సేవెళ్ల విశ్వనాథం (రూ.46,000), తోకల వెంకటేష్ (రూ.30,000) లకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో యువ నాయకుడు తోకల మురళీకృష్ణ చెక్కుల రూపంలో అందించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు అందించగా, వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ భావోద్వేగానికి గురయ్యారు."ఈ సాయం మా కుటుంబానికి అండగా నిలిచింది. మురళీకృష్ణ చేసిన సహకారం మేమెప్పటికీ మర్చిపోలేం," అని వారు తెలిపారు.ప్రజల అవసరాలపై స్పందించే మానవతా దృక్పథంతో మురళీకృష్ణ ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా నిలుస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరులో ఆయన చొరవ ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో పేదల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు

## ఎన్ఎస్పి కాలువలను ఆక్రమించడం వల్లే ముస్లిం హనుమాన్ కాలనీ లకు వరద ముంపు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణ స్థానిక పివిఆర్ కళ్యాణమండపం వెనక నుండి వెళ్లవలసిన ఎంఎస్పి కాలువ పూర్తిగా ఆక్రమణకు గురవడంతోమున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో వరద ముంపు గురవుతుందని అక్కడున్న ప్రజల ఆరోపిస్తున్నారు. నిన్న రాత్రి కురిసిన వర్షాలకు భారీగా హనుమాన్ ముస్లిం కాలనీలో వద్ద ప్రవహించడంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు పరిశీలించి మున్సిపాలిటీ అధికారులు తక్షణమే ముస్లిం కాలనీలో సమస్యలను పరిష్కరించాలని వరదనీటిని బయటికి పంపించే ప్రయత్నం చేయాలని సూచించారు.వారి వెంట రెండో వార్డ్ కాంగ్రెస్ నాయకులు సన్ను బాజీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## నార్కట్ పల్లి ఫ్లైఓవర్ వద్ద బ్లాక్ స్పాట్స్ ని పరిశీలించినజిల్లాఎస్పీశరత్‌చంద్రపవార్ ఐపీఎస్

నల్గొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 23నల్లగొండ జిల్లానార్కట్ పల్లి ఫ్లైఓవర్ వద్ద బ్లాక్ స్పాట్స్ ని పరిశీలించిన రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు,షాప్స్ యజమానులకు సూచనలు. రోడ్డు పై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం..చేశారు



## కొండగట్టు తలనీలాల టెండర్ వాయిదా

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట- కొండగట్టు దేవస్థానం తలనీలాల టెండర్ ఈనెల 24- 7 -2025 జరగాల్సి ఉండగా వాయిదా వేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ టెండర్ రద్దు చేస్తూ నూతన టెండర్ జారీ చేయడానికి నిర్ణయించడం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీకాంత రావు తెలిపారు.

## ముఖ్యమంత్రిసహాయనిధిఅర్హులైన ప్రతీ ఒక్కరూసద్వినియోగంచేసుకోవాలి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ కి చెందిన పి.హనుమంత్ రావు తండ్రి పి.నారాయణ (63), 125 - గాజుల రామారం డివిజన్ భవానీ నగర్ కి చెందిన మహమ్మద్ అజ్మాత్ అలీ తండ్రి మహమ్మద్ అహ్మద్ అలీ (72) లు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పి.హనుమంత్ రావు కు 2,00,000/- రూపాయలు, మహమ్మద్ అజ్మాత్ అలీకి 1,50,000/- రూపాయల విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా బుధవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, మా నాయకులు, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, విఠల్, మల్ల చారి, అయోధ్య, వెంకటేష్, రాజా భాయ్, షమీమ్ బేగం, దుర్గా, ఫర్జానా బేగం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఈ రోజు విద్య సంస్థల బంద్ ను విజయవంతం.

## -వామపక్ష విద్యార్థి సంఘాలు.




వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 23 జులై 2025. నేడు స్థానిక నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని, ఈ రోజు 23 న తలపెట్టిన విద్యార్థులతో రాస్తారోకో నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి , పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ , జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది. కెసిఆర్ ను గద్దె దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి.గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని, అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి , 2 సంవత్సరాలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయలేకపోవడం, కనీసం విద్య రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా, ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ , విచ్చలవిడిగా ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు పాల్పడుతున్నారని,.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు రేవంత్ రెడ్డి చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయుటకై పిలుపునిచ్చారు.ఈకార్యక్రమలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పైస గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాలక పవన్ వరుణ్, బానోత్ స్టాలిన్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కిరణ్, క్రాంతి ప్రవళిక కళ్యాణి శ్వేత రజిని నాగేంద్ర,గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.విప్లవభివందనలతో....- నర్సంపేట వామపక్ష విద్యార్థి సంఘాలు



## మద్దూరు మండలంలో ఎరువుల దుకాణాలపై

## అధికారుల ఆకస్మిక తనిఖీలు:

మండల వ్యవసాయ శాఖ అధికారి బి,రామకృష్ణ. పోలీస్ శాఖ ఎస్సై షేక్ మహబూబా అలీ.మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:23:సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ మరియు పోలీస్ కమిషనర్ శాఖ ఆదేశాల మేరకు బుధవారం రోజు సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలంలోని మద్దూరు మరియు రేబర్తి గ్రామాల్లో ఎరువుల దుకాణాల్లో, మండల వ్యవసాయ శాఖ అధికారి డి.రామకృష్ణ, మరియు మద్దూరు పోలీస్ శాఖ ఎస్సై షేక్ మహబూబా అలీ, వారు ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు నోటీసు బోర్డుపై ఉన్నటువంటి ధరల పట్టికను మరియు స్టాక్ నిల్వలను తప్పకుండా ప్రదర్శించాలని, అదేవిధంగా ఎరువులు, విత్తనాలు, మందులు కొనుగోలు చేసినటువంటి రైతులకు సంబంధిత బిల్లులు తప్పకుండా ఇవ్వాలనీ మరియు రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించవలసిన బాధ్యతను షాపు యజమానులకు గుర్తు చేశారు. నకిలీ ఎరువులు విక్రయించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు కనిపిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మరియు ఈ ప్రకటనలో మద్దూరులోని శ్రీరామ ఫర్టిలైజర్, మరియు రేబర్తి గ్రామంలో వీరభద్ర ఫర్టిలైజర్, షాపులను తనిఖీ చేయబడినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల పోలీస్ శాఖ ఎస్సై షేక్ మహబూబా అలీ, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.రామకృష్ణ. ఏ.ఈ.ఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.




## మధిర లో రాష్ట్రవ్యాప్త

## విద్యాసంస్థలబంద్విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక మధిర పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లిలక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని సంక్షేమ హాస్టల్లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ డీఈవో పోస్టులను భర్తీ చేయాలని సంక్షేమ హాస్టల్స్ లో సమయానుకూలంగా డైట్ బిల్స్ ని చెల్లించాలని ప్రతినెల కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని శిధిలవస్థలో ఉన్న పాఠశాల బిల్డింగ్స్ ప్లేస్ లో నూతన భవనాల నిర్మించాలని రేష్నలైజేషన్ పేరుతో పాఠశాలల ఎత్తివేతలను ఉపసంహరించుకోవాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో చేపట్టడం జరిగిందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దానికోసం కృషి చేయాలని విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ బంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మధిర మండల నాయకులు గోపీనాథ్ ఏఐఎస్ఎఫ్ మండల్ నాయకులు నరేంద్ర సాయి గోపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచకుంటే ఉద్యమం మళ్లీ మోగుతుంది!



వికలాంగుల హక్కుల వేదిక ఉద్యమానికి తెర లేపిన ఎన్పీఆర్డి సెర్ప్ కార్యాలయం ఎదుట ధర్నా సీఈఓ హామీతో తాత్కాలిక విరమణరాజేంద్రనగర్, జూలై 24 (ప్రజా గొంతుక ప్రతినిధి) వికలాంగుల పెన్షన్ను రూ.6,000కి పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) ఆధ్వర్యంలో బుధవారం వికలాంగులు జోరుగా ఆందోళనకు దిగారు. జోరు వర్షాన్ని లెక్కచేయకుండా, సెర్ప్ రాష్ట్ర కార్యాలయం ఎదుట నినాదాలతో ధర్నా నిర్వహించారు.అనంతరం సెర్ప్ సీఈఓ దివ్యతో జరిగిన చర్చల అనంతరం హామీ మేరకు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. పెదవారికి అందాల పోటీలు.. వికలాంగులకు పెన్షన్ లేదు? ?ఈ సందర్భంగా ఎన్పీఆర్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ... "పెదవారికి లక్షల నిధులు ఖర్చు చేసే ప్రభుత్వం, వికలాంగుల పెన్షన్ పెంపుకు మాత్రం తలెత్తడం లేదు. ఇది న్యాయమా?" అని ప్రశ్నించారు.రూ.4,016 పెన్షన్ను రూ.6,000కి పెంచి, 2024 జనవరి నుంచే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న చేయూత పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన వైకల్యం కలిగిన వారికి రూ.20,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని కోరారు.? స్పందన లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తథ్యం ?జూలై 5 నుంచి 23 వరకు తహసీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు, జూలై 17న 25 జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. "వాగ్దానాలు చేసి మోసం చేయడం తగదు. ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యమం మళ్లీ భగ్గుమంటుంది," అని హెచ్చరించారు.? చికిత్సా ఖర్చులతో సంక్షోభంలో వికలాంగులు ?ఎన్పీఆర్డి రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ మాట్లాడుతూ... "తీవ్ర వైకల్యం ఉన్న 15 వేలమంది మంచానికే పరిమితమయ్యారు. వైద్య ఖర్చులు భారీగా పెరిగినా, ప్రభుత్వం ఆదుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలి," అని సూచించారు.? నైబర్హుడ్ సిబ్బందిపై అన్యాయం ?నైబర్హుడ్ కేంద్రాల్లో పనిచేస్తున్న వికలాంగులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, అది సాకుగా పెన్షన్లు రద్దు చేయడం అన్యాయం అని విమర్శించారు. "వారికి మళ్లీ పెన్షన్లు ప్రారంభించాలి. కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో సీసీలుగా వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.? సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తాం: సీఈఓ దివ్య ?ధర్నా అనంతరం సెర్ప్ సీఈఓ దివ్య మాట్లాడుతూ, "పెన్షన్ పెంపు అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా. రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్లను మంజూరు చేస్తాం. తీవ్రమైన వైకల్యం ఉన్న వారికి ప్రత్యేక అలవెన్స్, అలాగే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు వాటా కేటాయించేందుకు చర్యలు చేపడతాం" అని హామీ ఇచ్చారు.పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కాషాప్ప, స్వామి, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, కమిటీ సభ్యులు చంద్రమోహన్, ప్రకాశ్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్, నర్సింలు, పిచందు, జిల్లా అధ్యక్షుడు భుజంగారెడ్డి, షాహిన్ బేగం, శేఖర్ గౌడ్, బాలయ్య, సుల్తాన్ రమేష్, లలిత, బాలకృష్ణ, మేరీ, మంగమ్మ, లావణ్య, గణేష్, శివ, పార్వతి, లక్ష్మిపతి, విజయలక్ష్మి తదితరులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.



## కొండా గోపి ఆధ్వర్యంలో బీజేపీ చింతకాని

## మండల స్థాయి సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచుల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేసే విధంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చింతకాని మండల స్థాయి సమావేశం చింతకాని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో జరిగింది.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసేలా ఎక్కువ ఓట్లు సాధించి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించారు. అన్ని ఎంపీటీసీ స్థానాల్లో జడ్పిటిసి స్థానంలో అన్ని గ్రామ పంచాయతీల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని దీనికి తగిన విధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.ఈ సమావేశానికి మండల ప్రబారీగా మ%శీ%దడపు సుబ్బారావు కన్వీనర్ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య ఉమ్మడి సత్యనారాయణ మాజీ అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ కోరిపెల్లి శ్రీను, కుందం అనంతరెడ్డి కొండ వెంకన్న కోట సికిందర్ చెన్నూరి నాగచారి కనకపుడి నాగయ్య మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి బూత్ అధ్యక్షులు పులి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన...యువకుడు



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రానికి చెందిన దప్పు లక్ష్మి అనే మహిళ కాలు ఆపరేషన్ కోసం జగిత్యాలలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేరగా డాక్టర్స్ ఏబీ పాజిటివ్ రక్తం కావాలని చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ని సంప్రదించడంతో రామాంజనేయులు మల్యాలకి చెందిన కానిస్టేబుల్ పోచంపెల్లి శంకర్ కి ఫోన్ చేసి అడగడంతో ఆయన వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నాడు.



## ఎరువుల దుకాణాలు తనిఖీ-

## రైతులకు అందుబాటులో యూరియా

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలోని మధిర రాయపట్నం గ్రామాల్లోని వివిధ ఎరువుల దుకాణాలను ఏడిఏ మధిర విజయ చంద్ర తనిఖీ చేయడం జరిగింది. మండలంలో ఈరోజు వరకు 220 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉందని రైతులెవరు యూరియా కోసం ఆందోళన పడవద్దని తెలియజేయడం జరిగింది.ఎరువుల డీలర్ల స్టాక్ రిజిస్టర్ ఫార్మర్ సేల్ రిజిస్టర్ బిల్ బుక్ ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది.డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. మండలంలోని టపాసుల దుకాణాలను మరియు కోళ్ల ఫారాలను తనిఖీలు చేసి టపాసుల తయారీలో మరియు కోళ్ల దాణాలో ఎట్టి పరిస్థితుల్లో యూరియా వాడరాదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె సాయి దీక్షిత్ ఏ ఈ ఓ లు నికిత గురుమూర్తి పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జులై 2025




## ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం....... ఎస్ఎఫ్ఐ

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 23ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం. ఎస్ఎఫ్ఐఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్ మాట్లాడుతూ నిడమనూరు.మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ స్కూలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనడం జరిగిందని,మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బంద్ కు మద్దతు తెలిపారని అన్నారు.అదేవిధంగాఖాళీగా ఉన్న ఎం ఈ వో, డి ఈ వో పోస్టులు భర్తీ చేయాలని,ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ కు అధిక నిధులు కేటాయించాలి డిమాండ్ చేశారు.అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేసి,అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మర్చి,బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్పాసులు ఇవ్వాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి ఎన్ ఈ పీ-2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,నాయకులు వర్షిత్ కార్తీక్ నాగరాజ్ శివ అరవింద్ సాయి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం ఇందిరా మహిళ శక్తి లో మంత్రి వివేక్ వెంకటస్వామి .

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మందమారి మండలం అందుగులపేట సాయి మిత్ర గార్డెన్లో బుధవారం కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇందిరా మహాశక్తి సంబరాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య,జిల్లా అధికారులతో పాల్గొని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినారు అనంతరం మాట్లాడుతూపేద ప్రజల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది అని మహిళా సంఘాలకు17’21 కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలను చెక్కులు అందించడం జరిగినదని రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తుంది.సింగరేణి సంస్థలో పని చేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగులకు మినిమం వేజెస్ పెంచేలా సింగరేణి సిఎండి తో చర్చించామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు అరుస్తున్నాం వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు భరోసా,మహిళలకు ఫ్రీ బస్,గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం అందించినాము చెన్నూరు నియోజకవర్గం లో 3882 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశాం.3880 మంది పేర్లను రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేయడం జరిగింది. అని రైతులకు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయలేని సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది.9 వేల కోట్లతో సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది.చెన్నూరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు తొందరగా చేపట్టాలి. అని మహిళ సమైక్య సంఘాల తోడ్పాటు అందించేందుకే మహిళా శక్తి పథకం కింద మందమర్రి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా.మహిళ శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళ సంఘాలకు క్యాంటీన్లు,ఎలక్రిక్ బస్సులు,పెట్రోల్ బంక్ లు మంజూరు చేస్తున్నాం.2000కోట్ల రూపాయల ఖర్చుతో మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది.24 వేల కోట్ల రూపాయలను ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుంది. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు





## మహాత్మ జ్యోతిబాపూలే లో ఘనంగా బోనోత్సవ సంబురాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాలలో బుధవారం బోనాల పండుగను ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బోనాలను అలంకరించారు, పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు. విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా ఉపాధ్యాయులు తలపై బోనం పెట్టుకుని డప్పు చప్పుళ్ల పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి బోనాలను గ్రామదేవతకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, ఏటీపీ షబానా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి.. ఎలక్ట్రికల్.డిఈ.శ్రీనివాసచారి



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 23 విద్యుత్ వినియోగదారుల ఫోరం వేదికను శుక్రవారం తేదీ జూలై 25 - 2025 తారీకున ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒకటిన్నర వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ ప్రత్యేక కోర్టు మిర్యాలగూడ డివిజన్ ఆఫీస్ ఆవరణ నందు సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని ఎలక్ట్రికల్ డివిజనల్ డిఈ ఎం శ్రీనివాస చారి పత్రికా ద్వారా తెలియజేస్తూ సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూర్, త్రిపురారం, తిరుమలగిరి, అడవిదేవులపల్లి, దామచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ టౌన్ వన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్ టు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు హైదరాబాద్ నుండి చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ ఆఫీసర్. నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడును,. కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు తెల్ల కాగితంపై వ్రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చును ఫిర్యాదు చేయుటకు ఎటువంటి నమూనా లేదు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదు జిరాక్స్ కాపీలు కూడా అవసరం లేదు విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని మనవి. విద్యుత్ వినియోగదారులు ఫోరంకు ఫిర్యాదు చేయవలసిన సమస్యలు:- 1, విద్యుత్తు సరఫరాలో తరచు వచ్చు అంతరాయములు,2, విద్యుత్తు ఎక్కువ తక్కువ వచ్చు సమస్యలు 3, విద్యుత్ మీటరు సమస్యలు 4, విద్యుత్ బిల్లులలో సమస్యలు 5, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం 6, యజమాన్య పేరు బదిలీ మరియు సర్వీస్ లో మార్పు 7, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ 8, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు మరియు విద్యుత్ చట్టము మరియు విద్యుత్ రెగ్యులేటరీ కమిషనుదారు ఆదేశములకు లోబడి తగు విచారణ జరిగిన పిమ్మట పరిష్కరించబడును. ( విద్యుత్ చౌర్యము, విద్యుత్ ప్రమాదములు, పరిహారముల వంటి సమస్యలు ఫోరం పరిధిలోకి రావు), ఫిర్యాదు చేయవలసిన చిరునామా: కన్స్యూమర్ గ్రీవెన్సస్ రిడ్రేసల్ ఫోరం-1 టీజీ ఎస్పీడీసీఎల్,. ఇంటి నెంబర్ 8-3-167/14. టీజీఎస్పీడీసీఎల్. సిటీ స్టోర్స్ ఎదురుగా. జి.టి.ఎస్. కాలనీ ఎర్రగడ్డ, హైదరాబాద్-45. ఫోన్ నెంబర్- 040.23431431,.23431438.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ 2 రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడమాసంగోరింటాకు సంబరాలు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 23 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా వాసవి వనిత క్లబ్ ,హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు వైభవ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనితలు అందరూ కలిసి వాళ్ల చేతులకి గోరింటాకు పెట్టుకుని అనంతరం తంబోలా గేమ్ మరియు కుర్చీ ఆటలు ఆటపాటలతో ఆడి ఉల్లాసంగా సంతోషంగా గడపడం జరిగింది మరియు బహుమతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వనిత క్లబ్బు అధ్యక్షురాలు వీరమల్ల కళావతి, కార్యదర్శి గార్లపాటి ధనలక్ష్మి, కోశాధికారి పాంపాటి నిర్మలాదేవి, డిపిఓ కుక్కడపు ఝాన్సీ లక్ష్మి, మరియు వాసవి గ్రేటర్ క్లబ్బు అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, కార్యదర్శి కేస శేఖర్ , కోశాధికారి దొడ్డి జగదీష్, డిస్టిక్ ఇన్చార్జి కొండూరు శోభన్ బాబు, జోన్ చైర్మన్ గందే మహేష్, రీజియన్ చైర్మన్ బచ్చు సతీష్, డిస్టిక్ ఇంచార్జ్ మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులందరూ, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆర్యవైశ్య వనితలు 100 మంది వనితలు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ దేశం కోసం పనిచేస్తాం, తగిన వేతనం సాధిస్తామని నినాదం భారతీయ మజ్దూర్ సంఘ్ సొంతమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ చౌటుప్పల్ ఖండ ప్రతినిధి చినుకని యువరాజు అన్నారు.బుధవారం పట్టణ పరిధిలోని లింగోజిగూడెం నందు గల వంశీ రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, భారతీయ మజ్దూర్ సంఘ్ కమిటీ ఆధ్వర్యంలో 70వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను పరిశ్రమ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ పతాకాన్ని బి ఎం ఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పర్నె రాజీ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కార్మికులందరికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధి చినుకని యువరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. కార్మికులలో దేశం పట్ల అంకితభావం ఉన్నప్పుడే వారిలో దేశభక్తి నిర్మాణం అవుతుందని అన్నారు. దేశం నిలిస్తే కార్మికులు నిలుస్తారని తెలిపారు. భారతదేశంలో అన్ని కార్మిక సంఘాల కంటే అత్యధిక సభ్యత్వం కలిగిన కార్మిక సంఘ బిఎంఎస్ అని కొనియాడారు. బిఎంఎస్ కు ఏ రాజకీయ పార్టీతో సంబంధం కానీ అనుబంధం కానీ రాజకీయ లతీతంగా కార్మికుల కొరకు కార్మికుల చేత కార్మికుల నడుపుకున్న ఏకైక జాతీయ కార్మిక సంఘం బిఎంఎస్ అని తెలిపారు. బి ఎం ఎస్ కు మొదట దేశ సంక్షేమం రెండో స్థానం పరిశ్రమ సంక్షేమం తృతీయ స్థానం కార్మిక క్షేమం అని అన్నారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన నాలుగు కార్మిక చట్టాలను, మొదటి రెండు కార్మిక చట్టాలను బిఎంఎస్ స్వాగతించిందని తెలిపారు. మిగతా రెండు చట్టాలను సవరణలు చేయాలని కోరారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థల బిఎంఎస్ చదవడంలో కార్యకర్తల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి బోలమోని రాజు, కార్య అధ్యక్షులు కొండ ఐలయ్య, కార్యదర్శి ఎస్ మధు, కోశాధికారి పర్నే రాజిరెడ్డి,కురిమి వెంకటేష్, నర్ర సత్యేందర్, బొబ్బల లింగారెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పాఠశాలల ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలపై ఆందోళనలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్  పాఠశాలల,ఉపాధ్యాయుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తీసుకున్న మూడు దశల ఆందోళన కార్యక్రమంలో భాగంగా జూలై 23, 24 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి మండల తహసిల్దార్ల ద్వారా మెమోరండం ఇచ్చుట , ఆగస్టు ఒకటో తారీఖున 33 జిల్లా కేంద్రాలలో ధర్నాలు, ఆగస్టు 23వ తేదీన రాష్ట్ర కేంద్రం హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. 1) అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి.2) జీవో నెంబర్ 25న సవరించాలి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వర్క్ లోడ్ కనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి.3) అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి.4) మేము నెంబర్ 57ను ఇంప్లిమెంట్ చేస్తూ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఆప్షన్ ఇవ్వాలి. 5) సిపిఎస్ రద్దు చేసి ఒపీఎస్ ను పునరుద్ధరించాలి. 6) 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి.7) సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలి.8) కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలి. 9) మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 0 1 0 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి.10) పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 01/07/ 2023 నుండి అమలు చేయాలి. 11) పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలి. 12) విద్యారంగంలో ఎన్జీవోల జోక్యాన్ని తగ్గించాలి. 13) జూనియర్ లెక్చరర్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం వాటాను పునరుద్ధరించాలి తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 23న చౌటుప్పల్ మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రివర్యులకు మెమోరండం పంపే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమతా జిల్లా కార్యదర్శి వెంక రెడ్డి మండల అధ్యక్షులు కే శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.పరమేశం టీఎస్ యుటిఎఫ్ నాయకులు జి. వెంకటేశ్వర్లు నరేష్ పాల్గొన్నారు

# దిగ్విజయంగా మహాలక్ష్మీ ఉచిత బస్సు..!

200 కోట్ల మంది మహాలక్ష్ములు ప్రయాణం కప్పటి పాండురంగారెడ్డి మాజీ గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ వారికోసం అయిన ఖర్చు రూ. 6,700 కోట్లు నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ లో.. పాండు రంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పాండురంగా రెడ్డి తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని పాండురంగా రెడ్డి తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లని, శ్రామికులని, ఇతర సిబ్బందిని, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ పాండురంగా రెడ్డి గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు సమారుగా నాలగు నుండి పదివేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని పాండురంగా రెడ్డి తెలిపారు. ప్రయాణాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఆహ్వానించాలని.. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను మంత్రి గారు ఆదేశించారు.18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్ధిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.కప్పాటి పాండురంగారెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

## నడిరోడ్డుపై విద్యుత్తు స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం



పట్టించుకోని అధికారులు వలిగొండ జులై 23 ప్రజా గొంతుక ప్రతినిధి విద్యుత్ శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్త రోడ్డు వేసిన సంతోషం లేకుండా పోయింది. రోడ్డు వేసే ముందు విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపి ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలి. కాని వలిగొండ మండల కేంద్రంలోని అయ్యప్ప కాలనీలో విద్యుత్ శాఖ, గ్రామ పాలనాధికారుల మధ్య సమన్వయ లోపం వలన స్తంభాలను పక్కకు జరపకుండా అలాగే ఉంచి సీసీ రోడ్డు వేశారు. రోడ్డు విశాలంగా మారినా, మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నడి రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడం అంటే రహదారిపై ప్రయాణించే వాహనాలకు, పాదచారులకు ఇబ్బంది కలిగించే విషయం. ఇది ప్రమాదాలకు కూడా దారితీయవచ్చు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ దే విజయం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ దే విజయం అని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జనగామ రూరల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూజనగామ మండలంలోని అన్ని గ్రామాలలో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలలో గెలిచి తమ సత్తా చాటుతామని,అన్ని స్థానాల్లో బీజేపీ పార్టీ దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు.గత పాలకులైన టిఆర్ఎస్ పార్టీ ఇప్పటి కాంగ్రెస్ పార్టీ ఇద్దరు ఒకటేనని ప్రజలను మభ్యపెట్టి మోసగించడం,అధికార దాహం తప్ప ప్రజలపై చిత్తశుద్ధి లేదని ఎటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేయలేదని,గత 11 సంవత్సరాలుగా గ్రామాలలో కేవలం 14వ, 15 వ ఫైనాన్స్ కమిషన్ కేంద్ర నిధుల ద్వారానే అభివృద్ధి జరిగిందని,ప్రజలు రానున్న ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ గారి నాయకత్వానికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని భారతీయ జనతా పార్టీ మండలంలో అత్యధిక స్థానాలు గెలిచి తమ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి, బీజేవైయం జిల్లా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి,మహిపాల్,రమేశ్,నవీన్ కుమార్,జంపన్న తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి తరిగొప్పుల మండల స్థానికసంస్థలఎన్నికలకార్య చరణ



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పుల మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్ యాదవ్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్నాయని అన్నారు , నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఆవాస్ యోజన కింద నిధులు ఇస్తే జనగామ నియోజకవర్గంలో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ,కాంగ్రెస్ కార్యకర్తలకు ఇల్లు కేటాయించడం బాధాకరం సొమ్ము కేంద్రాన్ని సోకు రాష్ట్రానిది అన్నారు రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో తరిగొప్పుల మండలంలో జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి అవాచాటాలని అందుకు బూత్ అధ్యక్షులు మండల నాయకులు కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ఎన్నికలకు సన్నద్ధం కావాలని మార్గ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి మండల ప్రధాన పబ్బోజు రామ్ బ్రహ్మచారి, కొన్నే రాజు , మండల ఉపాధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడవత్ రాజు నాయక్ , యువ మోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటి రాజు , బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్, భూక్య శ్రీకాంత్ నాయక్, గుగులోత్ ప్రవీణ్ నాయక్, వడ్లూరి రాజశేఖర్ , అరవింద్, అనిల్ ,సాగర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నేతల నుంచి పేద కుటుంబానికిఆపద్బాంధవసహాయం

మృతుని కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం చేసిన వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్
కేశంపేట, జూలై 24 (ప్రజా గొంతుక ప్రతినిధి):

కేశంపేట మండలంలోని లింగం ధన్ గ్రామానికి చెందిన వడ్డే రాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కుటుంబనిర్వాహకుడి ఆకస్మిక మరణం భార్య ఇంద్రమ్మ, కుమారుడు శివను తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభంలోకి నెట్టింది. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ సీనియర్ నేత, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ స్పందించారు.మృతుని కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం ప్రకటించి, బీఆర్ఎస్ పార్టీ తరఫున మానవతా దృక్పథాన్ని చాటారు. ఈ సహాయాన్ని గ్రామ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు చిన్న రామస్వామి చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందజేశారు."చిన్న సహాయం %-% గొప్ప మానవతా భావన"ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ "పేదవారి బాధలు చూస్తే మనసు కలిచిపోతుంది. సహాయం పెద్దదిగా ఉండకపోయినా, అవసర సమయంలో అండగా ఉండటం మానవతా బాధ్యతగా భావిస్తున్నాను" అని తెలిపారు.గ్రామ అధ్యక్షుడు చిన్న రామస్వామి స్పందిస్తూ "మా నాయకుడు చేస్తున్న ఈ సహాయం మానవీయతకు నిదర్శనం. గ్రామస్థులంతా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు" అని పేర్కొన్నారు.గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ "ఇలాంటి ఆపద్బాంధవ సహాయం దేవుని దయలా ఉంటుంది. ప్రభుత్వ పథకాలు అందని పరిస్థితుల్లో, పార్టీ శ్రేణులు స్వయంగా స్పందించి సహాయసహకారాలు అందించడమూ అభినందనీయం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బాలస్వామి, నాగిళ్ల బాలయ్య, కానుగుల శ్రీను, కానుగుల భాస్కర్, గొడుగు చిన్న రాములు, నాగిళ్ల జంగయ్య, నాగిళ్ల ఇస్తారి, బ్యాగరి భీమయ్య తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆకాంక్షలు వెలిబుచ్చిన నేతలు

ఉమ్మడి పాలమూరులో అధిక ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో విజయం సాధిస్తామని విశ్వాసంప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కల్పించాలి: శ్రీనివాస్ గౌడ్, నవీన్ రెడ్డి మహబూబ్‌నగర్, జూలై 24 (ప్రజా గొంతుక):



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుళ ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయాన్ని నమోదు చేస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ హామీలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి:ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలంగా పోటీ చేసి విజయం సాధించాలి. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది," అని అన్నారు."తులం బంగారం, స్కూటీలు, కౌలు రైతులకు రైతు భరోసా,మహిళలకు ?2,500 నగదు భృతి, ?4,000 పింఛన్ వంటి హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికి 18 నెలలు గడిచినా వాటిని నెరవేర్చలేకపోయింది," అని విమర్శించారు.గ్రామస్థాయిలో బీఆర్ఎస్ నేతలే భరోసా:"ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగల సామర్థ్యం బీఆర్ఎస్ నాయకుల్లోనే ఉంది. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వెళ్లేందుకు కూడా మొహమాటపడుతున్న పరిస్థితి నెలకొంది," అని శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు.పార్టీ విజయానికి కార్యకర్తలే బలంఃఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలిచి అధికంగా జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు బీఆర్ఎస్ నుంచి రావాలని వారు పిలుపునిచ్చారు."ప్రతి కార్యకర్త నియోజకవర్గస్థాయిలో కాంగ్రెస్ హామీల అసంపూర్ణతను ప్రజల్లోకి చాటాలి. మీ కృషి, సమర్పణతో పార్టీ పునర్వైభవం సాధ్యమవుతుంది," అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం 24 జులై 2025



## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, కొత్తూర్ మండలాల్లో రూ.3.43 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనషాద్‌నగర్, జూలై 24 (ప్రజా గొంతుక):షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే తమ రాజకీయ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ, కొత్తూర్ మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రోడ్లు, డ్వాక్రా భవనాలకు భూమి పూజ:నందిగామ మండలం మోత్కులగూడ గ్రామం నుంచి కేసారం వరకు హెచ్ఎండీఏ నిధులు రూ.1.20 కోట్లు వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీనివాసులగూడ గ్రామం నుంచి మస్జిద్ మామిడిపల్లి వరకు రూ.58 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డుకూ పూజలు చేశారు.బండోనిగూడ గ్రామం నుంచి తండా వరకు రూ.1.25 కోట్లతో బీటీ రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతరం కొత్తూర్ మండలంలోని తీగాపూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న డ్వాక్రా భవనానికి శంకుస్థాపన చేశారు.ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి:ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు అందించేందుకు బడ్జెట్ పరంగా ఎలాంటి కాస్తా వెనుకాడకుండా పని చేస్తున్నాం. నియోజకవర్గ అభివృద్ధే మా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం," అని తెలిపారు.కార్యక్రమానికి హాజరైనవారు:ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో నందిగామ మండల అధ్యక్షుడు జంగా నర్సింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, బండోనిగూడ బుచన్న, మాజీ సర్పంచ్ కృష్ణ, డైరెక్టర్ నర్సింహులు, మల్లేష్, శేఖర్ గౌడ్, నవాజ్ రెడ్డి, శంకరయ్య, శివ, నరసింహ, సాములయ్య, మహేందర్, నవీన్ కుమార్ గౌడ్, దర్శన్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# హై స్పీడ్ లో ఉచిత బస్సు..!



200 కోట్ల మంది మహాలక్ష్ములు ప్రయాణం వారికోసం అయిన ఖర్చు రూ. 6,700 కోట్లు నేడు రాష్ట్ర వ్యాప్తంగా 97 డిపోలు 341 బస్ స్టేషన్లలో సంబరాలు మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు రూ.6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341 బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చినట్టు సమత ప్రకాష్ తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ సమత ప్రకాష్ గుర్తు చేశారు. సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు రూ. 45 వేల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. .. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు.18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.. ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.. ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలో.. భాగస్వాములైన.. ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు అంటూ మహేశ్వరం ఆర్టీసీ బస్టాండ్ లో కూడా సంబరాలు ఏర్పాటు కార్యక్రమానికి హాజరవుతానని మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు

## నాగంవారిగూడెం,గొల్లగూడెంగ్రామాలకు వెంటనేబీటీరోడ్డు వేయాలి.




అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలి -సుర్వి రాజు గౌడ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని హాబిటేషన్ గ్రామాలైన గొల్లగూడెం,నాగంవారిగూడెంగ్రామాలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయమై వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆ సమస్యను తీర్చడం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి ఆ యొక్క రెండు గ్రామాలకు బీటీ రోడ్లను వేయాలని,అదేవిధంగా అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాపు లేక ఆ గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉచిత రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి కిరాయి డబ్బులు పెట్టుకొని పక్క గ్రామపంచాయతీలు అయిన సర్వేల్ మరియు కోతులాపురం గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అందులోనూ వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికోసం యుద్ధ ప్రాతిపదికన అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలనే రెండు ప్రధాన డిమాండ్లతో బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిఈ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గొల్లగూడెం, భూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి ముక్కర్ల లింగస్వామి యాదవ్ సుర్వి వెంకటేష్ గౌడ్ గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి సుర్వి నరేష్ గౌడ్ సుర్వి శేఖర్ గౌడ్ ఎలిమినేటి రాజేందర్ రెడ్డి సామ రఘుమారెడ్డి వంటల రవి యాదవ్ గుండు లింగస్వామి గౌడ్ సుర్వి మహేష్ గౌడ్ వంటల లింగస్వామి యాదవ్ గోధుమగడ్డ నరేందర్ రెడ్డి నోముల జనార్దన్ రెడ్డి అన్యాలపు లింగస్వామి ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి సుర్వి శేఖర్ గౌడ్ వంటల మహేష్ యాదవ్ మరియు అల్లం దేవి చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి సంబరాలు..

కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపించి దాదాపు 18 నెలలతో మహాలక్ష్మి పథకం సంబరాలు.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాలక్ష్మి పథకం సంబరాలు నిర్వహించినారు. ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామోహన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి దాదాపు 18 నెలలు గడుస్తున్న సందర్భంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసినందుకు కుల్కచర్ల బస్ స్టేషన్ దగ్గర మహిళలకు సీట్లు పంచి సంబరాలు జరుపుకున్న కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్ బిఎస్. ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,సోషల్ మీడియా పరిగి భాస్కర్,కుల్కచర్ల సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్,మహిళా నాయకురాలు మానెమ్మ,యువ నాయకులు శీను, కొడుదుటి భాను,వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,కార్యకర్తలు,ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

## శబాష్ రాజేంద్ర..ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రశంస

రైల్వే వంతెనకు రూ.200 కోట్ల నిధులు తీసుకొచ్చిన ఎమ్మెల్యే చటాన్‌పల్లి, రాంనగర్ వార్డులు గెలిపించి బహుమతి ఇవ్వండి %-% ఎమ్మెల్యే సూచన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా సేవా కార్యక్రమాలు %-% జన్మదినంలో రాజేందర్ ఔదార్యం షాద్‌నగర్, జూలై 24 (ప్రజా గొంతుక ప్రతినిధి): మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... "రాజేందర్ మంచి వ్యక్తి, సేవా దృక్పథం ఉన్న నాయకుడు. ఆయన మనిషితనాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చటాన్‌పల్లి, రాంనగర్ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం తనకిచ్చే బహుమతి" అని చెప్పారు. సేవా కార్యక్రమాల వివరాలు:?? రక్తదాన శిబిరం బుచ్చిగూడ రోడ్డులోని రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసి పలువురు యువకులు రక్తదానం చేశారు. పండ్ల పంపిణీ %-% ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.అన్నదానం %-% హాస్పిటల్ ఆవరణలో రోగుల బంధువులకు ఆహారం అందించారు.లయన్స్ క్లబ్ సేవా శిబిరాలు:లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో పర్వాన్ కాలనీలో మెగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రవికుమార్, మదన్ మోహన్ రెడ్డి సమన్వయంతో ఈ శిబిరాలు విజయవంతమయ్యాయి.34 మంది రక్తదానం 250 మందికి కంటి పరీక్షలు 300 మందికి ఆరోగ్య సలహాలు



మొక్కలు నాటడం అన్నదానం కార్యక్రమంకిషన్‌నగర్ శివారులో వేద పాఠశాలలో కూడా అన్నదానం నిర్వహించారు.పాల్గొన్నవారు:పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, రవికుమార్, గడ్డమీద రమేష్, అక్కపల్లి శేఖర్ గౌడ్, ఖాలేద్ ఖాన్, చల్లా సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వాసు, ఇంద్రసేనారెడ్డి, విజయ్ రెడ్డి, నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, కుమార్, యాదగిరి గౌడ్, ఖాసీం ఖాన్, లయన్ శివానాగయ్య, లయన్ రామకృష్ణ రెడ్డి, లయన్ అశోక్, లయన్ నర్సింహా రెడ్డి, లయన్ వెంకట్ నాయక్, ఎర్ర శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమ విజయవంతానికి సహకరించిన సభ్యులకు లయన్ విజయేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## సిపిఐజిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు వలిగొండ జులై 23 ప్రజా గొంతుక ప్రతినిధి. ఈనెల 29న వలిగొండ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే జిల్లా నాలుగవ మహాసభలలో సుదీర్ఘంగా చర్చించి కార్యచరణ రూపొందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంపై దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు ఆయన బుధవారం వలిగొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందన్నారు ఎన్నికల కమిషన్ సిబిఐ ఈడి జ్యుడిషియరీ ఐటి జాతీయ దర్యాప్ సంస్థలను విచ్చలవిడిగా ఉపయోగిస్తూ ఎన్నడు లేని విధంగా సమైక్య వ్యవస్థ ధ్వంసం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ పట్టణ కార్యదర్శి సలహాద్రి రవీందర్ మత్స లక్ష్మీనారాయణ ఎడవెల్లి వేమన్న తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# చేర్యాల "బంద్" కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.

ఆహ్వాన పత్రిక అందజేసిన మద్దూరు మండల జె.ఎ.సి నాయకులు. మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరు,బాలకృష్ణ) జులై:23: చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం, చేర్యాల,మద్దూరు,కొమురవెల్లి, మండల కేంద్రాల బంద్ ఈ నెల తేదీ 25న ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరు సహకరించి విజవంతం చెయ్యాలని మండల ప్రజలకు, జె.ఏ.సి నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మద్దూరు మండలంలో ఉన్నటువంటి వ్యాపార వాణిజ్య సంస్థల యాజమాన్యాలకు, ప్రముఖులకు, పలు సంఘాలకు, వివిధ కుల సంఘాల నాయకులకు, మండల జె.ఎ.సి నాయకులు వారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగిలి యాదగిరి, గడిపే రవి, కొండ్ర మల్లేష్, ఉప్పల సందీప్, చిలుక సతీష్, పాకాల ఇసాక్, అందే పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక ఉద్యమ నాయకులుగా ప్రజల మదిలో నిలిచిపోయిన అచ్యుత నందన్.

కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతా నందన్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన సిపిఎం శ్రేణులు.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): బాల్యంలోని చదువు మానేసి కార్మికుడిగా పనిచేస్తూ కార్మిక ఉద్యమ నాయకులుగా ప్రజల మదిలో అచ్యుతానందన్ నిలిచిపోయారని సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం కొనియాడారు. బుధవారంగట్టుప్పల మండల కేంద్రంలోకేరళ మాజీ ముఖ్యమంత్రి,సిపిఎం మాజీ పొలిటి బ్యూరో సభ్యులు విఎస్ అచ్యుత నందన్ చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సంతాప సమావేశంలో ఆయనమాట్లాడుతూ,వి ఎస్ అచ్యుతునందన్ వామపక్ష ఉద్యమానికి చేసిన కృషి తరతరాలుగా ఆదర్శంగా ఉంటుందని అన్నారు.వామపక్ష ఉద్యమం మరియు ఉద్యమానికి విఎస్ అచ్యుతనందన్ మరణం తీరని లోటని అన్నారు. అచ్యుతనందన్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఆయన ఆశయ సాధన కోసం సిపియం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ అచ్యుత నందన్ కన్న కలలను సహకారం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ జోక్యం లేకుండా భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకె ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పైరవి కారులు రేషన్ కార్డులు ఇప్పిస్తామని మూడు వేల నుండి 5000 రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటిమల్లేశం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, వల్లూరి శ్రీశైలం, కర్నాటి వెంకటేశం, టేకుమెట్ల కృష్ణ,పడసబోయిన యాదగిరి, పెద్దగాని నరసింహ, రావుల నరసింహ, సత్తయ్యతదితరులు పాల్గొన్నారు.



# ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లో, మాజీ ఎంపీపీ, తాజా మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప కుమారుడు సిద్దాల దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ ఆషాడ మాసం అమ్మవారి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా:సిద్దాల చిన్న బీరప్ప, సిద్దాల అంజయ్య, భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రాజ్ కుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, లక్ష్మణ్ ముదిరాజ్, విజయ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, దయానంద్,లలిత జగన్, నిర్మల, సుర్విలత, బిందు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి...

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి... ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ,డీఈఓ, లెక్చరర్స్ ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయాలి...ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందు విజయవంతం ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను విజయవంతంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయిరాం, లు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చినటువంటి విద్యాసంస్థల బందులో భాగంగా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బందుకు సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు విద్యాసంస్థల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలుపుతూ.. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపుగా 18 నెలల కాలం అవుతున్నప్పటికీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు రావలసినటువంటి 8 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టేందుకు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అదేవిధంగా గురుకులాలకు జూనియర్ కాలేజీలకు హాస్టల్స్ కు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంది వెంటనే గురుకులాలకు మరియు జూనియర్ కాలేజీలకు హాస్టల్స్ కు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెదేసారు అదే విధంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్త దేశవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని ఈ విధంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మామిడిపల్లి అరవింద్, ఆర్నకొండ ఆదిత్య మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు నాయకులు సాయి, మధుకర్, నితిన్, వినయ్, రాజు, అరవింద్, మనోహర్, నరేష్ , శివ అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా నాయకులు ప్రణయ్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



# అప్రమత్తంగా ఉండండి- ప్రమాదాలను నివారించండి.

భారీ వర్షసూచనతో ప్రజలకు కిచ్చెన్న పలు సూచనలు. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ప్రజల అప్రమత్తతే ప్రమాదాల నివారణకు ఆయుధమన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున్న ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైతేనే ఇళ్లలోంచి బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు కేఎల్ఆర్.ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా, మున్సిపల్, పోలీస్ శాఖలు నిరంతరం వాతావరణశాఖ సూచనలు పాటిస్తూ... ముంపు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉన్నారని... అత్యవసర పరిస్థితుల్లో వారి సేవలు వినియోగించుకోవాలని రంగారెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు.మహేశ్వరం నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు కొన్ని కాలనీలు జలమయం అయ్యే సూచనలు ఉన్నాయని... అందువల్ల కాంగ్రెస్ శ్రేణులు వాన బాధితులకు అండగా ఉండాలని లక్ష్మారెడ్డి కోరారు. అధికారులతో నిరంతరం వర్ష ప్రభావంపై ఫోన్లో మాట్లాడారు.ముఖ్యంగా చిన్నారులు విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలి.నిత్యవసరాల కొరత, వృద్ధులకు మందుల కొరత లేకుండా కుటుంబ సభ్యులు సహకరించాలని కిచ్చెన్న సూచించారు.పంట నష్టపోయిన రైతులకు... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలకు బయపడకుండా జాగ్రత్తగా ఉండాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.



# ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

వలిగొండ జులై 23 ప్రజా గొంతుక ప్రతినిధి. వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిననల్ల సాయిలు మృతి చెందడంతో.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు 5000 ఐదువేలరూపాయలఆర్థిక సహాయాన్ని అందించిన %ఐజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు బుర్ర నరసింహ,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చగిరిగుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ , కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పోలపాక నరసింహ,సెవధల్ ఉపాధ్యక్షుడు కోపుల బాలరాజు,పాల సంఘం డైరెక్టరులు రెబస్ సత్తయ్య ,దమెర అంజయ్య,జినుకల మల్లేష్,మర్రి ముత్యాలు, ,చిలకమరి శ్రీనివాస్ చారి, సత్తిరెడ్డి ,జినుకలబాలరాజు,బాల నరసింహ,బతినివెంకట్, ఆకుల మచ్చగిరి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు










# హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెటీరియల్ పంపిణీ ..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల%శీ% కొండపల్లి,శెట్టి అత్మూర్, మరియు కేజీబీవీ గోనుపాడు గ్రామాల్లో 10 వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ హాజరై ట్రస్ట్ సేవలను అభినందించారు. విద్యార్థు లుఈమెటీరియల్నుసద్వినియోగపరచుకొని మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ,ట్రస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డి, ఆయ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు




# మునుగోడునియోజకవర్గాన్నిదత్త త తీసుకోవాలి రాజగోపాల్ రెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం గట్టుప్పల్ లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ త్రిపాఠి తో కలిసి 744 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడ్డ గట్టుప్పల్ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు సరిగా లేవని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జులై 2025

# ప్రాదేశిక ఎన్నికలపై బిగ్ అప్‌డేట్.. బ్యాలెట్ పేపర్ల కలర్ ఫిక్స్..!!

400 మందికి ప్రిసైడింగ్ అధికారి ముగ్గురు పిల్లలు ఉన్న పోటీలో ఉండొచ్చు ముగ్గురు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారి పోటీ చేయాలనుకుంటే 21 ఏళ్లు నిండాల్సిందే.. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు స్పీడప్ పెంచారు.ఈ క్రమంలో బ్యాలెట్ పేపర్ల కలర్లను ఫైనల్ చేశారు. ఎంపీటీసీకి గులాబీ, జెడ్పీటీసీకి తెలుపు రంగు బ్యాలెట్వినియోగించనున్నా దీనిపై ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్సిబ్బందిని నియమిస్తున్నారు. పోలింగ్, బ్యాలెట్పేపర్, బ్యాలెట్బాక్సులు, స్టేషనరీ తదితర వాటన్నింటినీ మరోసారి సరిచూసుకొని సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.400 మందికి ప్రిసైడింగ్ అధికారిఒక పోలింగ్కేంద్రంలో 400 మంది వరకూ ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్అధికారి, నలుగురు పోలింగ్అధికారులను నియమించనున్నారు. 400 నుంచి 600 వరకూ ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ఆఫీసర్, ఐదుగురు పోలింగ్అధికారులను నియమిస్తారు. ఓటు వేసేటప్పుడు ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుకు సిరా వేస్తారు. బాణం క్రాస్మార్క్రబ్బరు స్టాంపుతో ఓటు వేస్తారు. మొదట ఎంపీటీసీకి ఓటు వేసిన తర్వాత జెడ్పీటీసీ బ్యాలెట్పేపర్ఇస్తారు. ఒకే సారి రెండు బ్యాలెట్పేపర్లు ఇవ్వరు. ఓటు ఎవరికీ కనిపించకుండా వేయాల్సి ఉంటుంది. ఇష్టం వచ్చినట్టు చూపించి వేస్తామంటే నిబంధనలు అంగీకరించవు. ప్రతి బ్యాలెట్పేపర్ వెనకాల ప్రిసైడింగ్అధికారి తప్పకుండా సంతకం చేయాల్సి ఉంటుంది. ప్రతి బ్యాలెట్ పేపర్ వెనుక ప్రత్యేక గుర్తు ఒక వలయంలో భిన్నంగా ఉంటుంది. ఇందులో గణితంలో భాగాహారం విధానంలో పైన మండల ప్రజా పరిషత్కోడ్, కింద జిల్లా ఎన్నికల అధికారి ఆమోదించిన పోలింగ్స్టేషన్ నంబర్ ఉంటుంది.ముగ్గురు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారిమూడు అంత కంటే ఎక్కువ కానీ తక్కువ ఉన్న ఎంపీటీసీలకు ఆయా జిల్లాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఒక గెజిటెడ్అధికారిని రిటర్నింగ్ఆఫీసర్‌గా నియమిస్తారు. జెడ్పీటీసీకి మరో రిటర్నింగ్అధికారిని నియమిస్తారు. ఎంపీటీసీ స్థానాల రిటర్నింగ్అధికారులందరూ జెడ్పీటీసీ రిటర్నింగ్అధికారికి సహాయ రిటర్నింగ్ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. 2018 తెలంగాణ పంచాయతీరాజ్చట్టం 243(3) ప్రకారం ఏ అభ్యర్థి కూడా ఒక మండల ప్రజాపరిషత్లేదా జిల్లా ప్రజా పరిషత్‌లోని ఒకటి కంటే ఎక్కువ ప్రాదేశిక నియోజకవర్గాలకు పోటీ చేయొద్దని స్పష్టం చేస్తోంది. ప్రతి ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థి నామినేషన్వేసేందుకు కనీసం ఒక రోజు ముందుగా ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేకంగా బ్యాంకులో ఖాతా తెరిచి, ఖాతా నంబర్నామినేషన్వేసే సమయంలో ఆర్వోకు రాత పూర్వకంగా ఇవ్వాలి. ఎన్నికల వ్యయం మొత్తం ఈ ఖాతా ద్వారా మాత్రమే చేయాలి. అభ్యర్థి సొంత నిధులతో సహా ఇతర మార్గాల ద్వారా వచ్చిన డబ్బును సైతం ఈ ఖాతాలో జమ చేసి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.పోటీ చేయాలంటే 21 ఏళ్లు నిండాల్సిందే..జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్‌కు పోటీ చేసే వారు ఖచ్చితంగా 21 ఏండ్లు నిండి ఉండాలి. ఏదైన గ్రామ సేవలకు కానీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల అధికారి, ఉద్యోగి, ప్రభుత్వ నిధుల నుంచి సహాయం పొందుతున్న ఏదేని సంస్థలోని ఉద్యోగి, శాసనసభ లేదా పార్లమెంట్ఉభయ సభలు చేసిన చట్టం కింద ఏర్పాటైన ఏదైనా సంస్థ కార్యనిర్వాహక సభ్యుడు, ఉద్యోగి, వీరిలో ఎవరు కూడా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్న వారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్చట్టంలో మార్పు తీసుకొచ్చింది. ఈ సారి నోటా గుర్తు సైతం బ్యాలెట్పేపర్‌లో ఉండనుంది.

## పాఠశాలల,ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారముకై తహసిల్దారు కి మెమోరండం అందజేత

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 23:



యు.ఎస్.పి.సి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర పిలుపుమేరకు భోజన విరామ సమయంలో మద్దూరు మండల తహసిల్దార్ కార్యాలయం నందు దీర్ఘ కాలముగా ఉన్నటువంటి పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకై ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి మండల రెవెన్యూ అధికారి కి మెమోరాండంను సంఘాల(డి.టి.ఎఫ్, యు.టి.ఎఫ్, టి.పి.టి.ఎఫ్)బాధ్యులు బాకీచంద్ర భాను,రంగు రాజ మల్లు, బొంగు చంద్రారెడ్డి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని జి.హెచ్.ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి అని జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూడాలన్నారు, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ అన్నింటిని విడుదల చేయాలన్నారు, ఏకీకృత సర్వీస్ నిబంధన రూపొందించి డి.ఇ.ఓ, డిప్యూటీ డి.ఇ.ఓ, ఎం.ఈ.ఓ డైట్ బీ.ఎడ్ కళాశాలల అధ్యాపకుల ఖాళీలను శాశ్వత నియామకాలు చేపట్టాలన్నారు. జూనియర్ లెక్చరర్ల పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం వాటాను పునరుద్ధరించాలని తెలిపారు. సి.పి.ఎస్ ను రద్దుచేసి యు.పి.ఎస్ ను పునరుద్ధరించి అమలు చేయాలని జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలి చేయాలని డిమాండ్ చేశారు. వీటి పరిష్కారానికి దశలవారీగా ధర్నాలు ర్యాలీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ పోరాట కమిటీ బాధ్యులు మల్లేశం, నర్సింలు, రఫ్ఫత్, రవి, విష్ణు, మద్దూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్.ఐ రమేష్ కి మెమోరండమును అందజేయడం జరిగింది. ఇట్టి సమస్యలన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెమోరండం ద్వారా అందజేయాలని వారిని కోరడం జరిగింది.

## దాశరథి కవి పురస్కారం అందుకున్నరవీంద్ర చారి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో అభ్యుదయ కవితా చక్రవర్తి మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలలో భాగంగా జులై 22 మంగళవారం హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో నిర్వాహకులు 30 మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత , మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల కుమారుడు లక్ష్మణ్ ,విశిష్ట అతిథిగా కే శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు హాజరైనారు కవి సమ్మేళనంలో పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు యువకవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి 'తెలంగాణ అగ్ని కణం' అనే కవిత చదివి వినిపించగా తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా శాలువా కప్పి , కవి పురస్కారం షీల్డ్ అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ,, తెలంగాణ సంస్కృతికకు దగ్గరైన దాశరథి రాయపడని కావ్యం తెలంగాణ మొట్టమొదటిసారిగా తెలంగాణ తల్లి అన్నది దాశరథి ఒక్కరే అని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ, తెలంగాణ గంధపు చెట్టు లాంటిదని, ప్రజాస్వామ్యంలో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వాళ్ళు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మంగి వేణుగోపాల్, కాంచనపల్లి, గణపురం దేవేందర్, రంగు నవీన్ చారి, కవి చమన్, కవులు,కవయిత్రులు పాల్గొన్నారు.







## అస్తిత్వాన్ని త్యాగం చేసినముంపు గ్రామస్థులకు ఇందిరమ్మ ఇండ్లు






(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). ప్రజా ప్రయోజనాల కోసం తాము పుట్టిన నేలను, పెరిగిన వాతావరణాన్ని, వారసత్వ గురుతులను, పెనవేసుకున్న బంధాలను, గ్రామీణ అస్తిత్వాన్ని త్యాగం చేసిన ముంపు గ్రామస్తులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ భరోసా లభించింది.శివన్న గూడెం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లులను మంజూరి చేయించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 53 మంది నిర్వాసితులకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం మీ నివాసాలను మీ భూములను, మీరు పెరిగిన వాతావరణన్ని, మీ అస్తిత్వాన్ని త్యాగం చేశారని ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం లోని ప్రతి నిర్వాసితునికి అండగా ఉంటానన్నారు భరోసా ఇచ్చారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు చిట్యాల రంగారెడ్డి , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో గ్రంథాలయ నిర్వహణపై ఉపాధ్యాయులకు శిక్షణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ :- గ్రంథాలయాల ప్రాధాన్యతపై అవగాహన పెంచేందుకు నాగర్‌కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 57 స్కూల్ కాంప్లెక్స్‌ల నుండి ఇద్దరు చొప్పున మొత్తం 114 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయాల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వహణ విధానాలు, విద్యార్థుల్లో పఠన అభిరుచిని పెంపొందించే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల పాటు జిల్లాలో జరుగనున్న కాంప్లెక్స్ సమావేశాల్లో ఈ అంశాలపై మరింతగా చర్చించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ, "గ్రంథాలయాలు విద్యార్థులకు సృజనాత్మకత, ఊహాశక్తి పెంపుకు బలమైన ఆధారాలు. ప్రతి విద్యార్థి పుస్తకంతో మమేకమవ్వాలి. ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్‌ను తప్పనిసరిగా నిర్వహించాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు మణికంఠరావు, రఘురామారావులు పాల్గొని ఉపాధ్యాయులకు సూచనలు అందించారు.

## చినుకు పడితే బురద



మహాప్రభో రోడ్లు వెయ్యండి, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రం నుంచి మాచర్ల బలగెర రాయచూర్ బైపాస్ రోడ్డు వరకు వర్షం వస్తే చిందర బందరం గుంతలు అలాగే రోడ్లు డ్యామేజ్ కావడం జరిగింది. రాజకీయ పాలకులు అధికారులు చూసి చూడనట్టు వెళ్ళిపోతున్నారని ఆయా గ్రామ ప్రజలు వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే గట్టు నుంచి బలగెర గ్రామం మరియు రైచూర్ బైపాస్ వరకు మరమతులు చేయాలని వాహనదారులు గ్రామల ప్రజలు కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.. చీమ శ్రీనివాస్, గుండేటి ఐలయ్య







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం హైదరాబాద్ అసెంబ్లీ దగ్గర గన్ పార్క్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల నిరసన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యలో భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ , రాష్ట్ర కన్వీనర్లు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ,, గత ఏడు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవలసినటువంటి పరిస్థితి ఉందని వారు తెలపడం జరిగింది. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు ఆల్లశ్రీనివాస్ రెడ్డి,కందుల సదాశివ్,చర్లపల్లి సురేష్ గౌడ్, పలకలనరసింహారెడ్డి,శేషుమూర్తి కేశవరెడ్డి,మద్దెల సంజీవ్‌నరేష్,సంపత్,అజయ్,దొడ్ల బాబురావు,పురుషోత్తం రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అండగా ఉంటుంది కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా గురువారం జూలై 24 పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల సాయిమిత్ర గార్డెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు – 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరయ్యాయని, బేస్మెంట్ వరకు నిర్మించుకున్న దాదాపు 1 వేయి మంది లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, తద్వారా బిల్లు మంజూరు ప్రక్రియ త్వరగా జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదల సొంతింటి కలల నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడంతో పాటు 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ దాదాపు 18 వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలపై ఒక్క పైసా భారం పడకుండా ఉచిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు 900 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, 3 నెలల సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకం ద్వారా 9 వేల కోట్ల రూపాయలు వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, రుణమాఫీ పథకంలో భాగంగా 23 వేల కోట్ల రూపాయలు రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దినసరి కార్మికులకు కనీస వేతన ధరను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, సింగరేణి సంస్థలో పొరుగు సేవల పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచేందుకు సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో 3 వేల 882 నూతన రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 8 వేల 340 మందిని కార్డులలో భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా శక్తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేకుండా రుణ సదుపాయాన్ని కల్పించి బ్యాంకు లింకేజీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం బ్యాంకు లింకేజీ ద్వారా 468 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, జైపూర్, మందమర్రి మండలాలకు చెందిన 1 వేయి 31 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం అందించడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్న పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వడ్డీ లేని రుణాలను అందించి వ్యాపారాలను స్థాపించి నిర్వహించేలా చేయూత అందిస్తుందని తెలిపారు. 5 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయంలో 7 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, సంక్షేమ పథకాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు మహిళల సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మహిళ స్వయం సహాయక సంఘాలకు దాదాపు 50 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 510 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని, ఇందులో స్వయం సహాయక సంఘాల సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ తో హాజరు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు 70 శాతం హాజరు నమోదు అవుతుందని, దీనిని 85 నుండి 90 శాతానికి పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్న యూనిట్ తో వ్యాపారం ప్రారంభించి పెద్ద యూనిట్ ల వరకు ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 6 వేల మంది మహిళలు రుణం పొంది యూనిట్లను ప్రారంభించి నిర్వహిస్తున్నారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.అనంతరం 161 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14 కోట్ల 80 లక్షల రూపాయల రుణ సదుపాయం చెక్కును అందించారు. 6 లక్షల 30 వేల 487 రూపాయల రుణబీమా చెక్కును 6 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు విద్యార్థి సంఘాలు ఇచ్చినటువంటి బంద్ పిలుపులో భాగంగా గుర్రంపోడు మండలం లో ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థ లు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు సందీప్,వినయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,హాస్టల్ లు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆరోపించారు. విద్యార్థులకు సరిపడా గదులు లేక , శిథిలావస్థలో ఉన్నటువంటి భవనాలలో విద్యను కొనసాగించడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్నటువంటి టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,మరుగుదొడ్లు,మంచినీరు,హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని,అద్దె భవనాలలో ఉన్నటువంటి హాస్టల్స్,గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేక నానావస్థలు పడుతున్నారని,వెంటనే సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు విచ్చలవిడిగా దోచుకుంటున్నారని, డొనేషన్ల పేరుతో,పుస్తకాలు, యూనిఫామ్,టై,బెల్టు డైరీలు అమ్ముకుంటూ నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజుల దోపిడీ అరికట్టాలని,వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని,ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు అందక విద్యార్థులు చదువులో మధ్యలోనే ఆపేస్తున్నారని వాపోయారు. వెంటనే బకాయి పీసులను విద్యార్థులకు చెల్లించాలని, విద్యార్థులకు ఫ్రీ బస్సు ఇవ్వాలని, ఎన్నికలలో వచ్చినటువంటి హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ బంద్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, తరుణ్,పవన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమరంలో గులాబీ జెండా ఎగిరేల సమన్వయంతో ఎన్నికల్లో సత్తా చాటాలి : దావ వసంత సురేష్

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 23 రానున్న స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగిరేల సమన్వయంతో ముందుకు సాగాలని జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండల కేంద్రంలో మండలం ఎంపీటిసి పరిధిల వారీగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసంత గారు మాట్లాడుతూ త్వరలోనే స్థానిక ఎన్నికల నగరా మ్రోగే అవకాశం ఉన్నందున గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు అంత స్థానిక సమరానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తుందని, దీంతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, కనీసం విద్యుత్ దీపాలు పెట్టలేని స్థితిలో పంచాయితీలు ఉండడం విచారకరం అన్నారు. అలాగె అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు, 420 హామీలను ఇచ్చి యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని, 18 నెల్లా పాలనలో పూర్తి స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చెయ్యలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వం కేసీఆర్ గారి హయాంలో పల్లెల్లో పండగ వాతావరణం ఉండేదని, పారిశుదద్యం, హరితహారం, హరిత రక్షణ, పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్ ల ద్వారా చెత్త తరలింపు, డంపింగ్ యార్డ్ లు ఇలా పల్లె ప్రగతికి కేసీఆర్ గారు బాటలు వేస్తె, ప్రస్తుత ప్రభుత్వం బాతఖాని లతో కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ గత 18 నెలలుగా అండగా ఉంటూ అలుపెరుగనిపోరాటం చేస్తుందని, దానిలో బీఅరెస్ శ్రేణుల సహకారం మరువలేనిదని అన్నారు. ఇదే స్ఫూర్తితో గడప గడపకు ప్రభుత్వం వైఫల్యాలను తీసుకెళతూ గత పాలన కు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు మధ్య తేడాను ప్రజలకు క్షేత్ర స్థాయి నుండి వివరించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని, గులాబీ జెండా ఎగురావెయ్యడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీఆరెస్ బాధ్యులు, నాయకులు బర్కం మల్లేశం, తురగ శ్రీధర్ రెడ్డి, అనిల్, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, మాజీ ఏఎంసీ లు ఉదయశ్రీ, రాణి, రత్నాకర్ రావు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన మహిళలు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల బుధవారం తెలంగాణ రాష్ట్రంలో “మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రవేశపెట్టిన సందర్భంగా పట్టణంలోని బస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలను జరుపుకున్నారు ఇప్పటివరకు తెలంగాణ అంతటా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ చిత్రా పటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు తెలంగాణ అంతటా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6680 కోట్ల రూపాయలు చార్జీలను ఆదా చేయడం జరిగింది. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ , తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జులై 2025

# మల్దకల్ సింగల్ విండో సొసైటీ ని సందర్శించిన జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టర్.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిజూలై 23 ( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల సింగల్ విండో సొసైటీ ని గౌరవనీయులైన కలెక్టర్ బిఎం.సంతోష్ సందర్శించారు.యూరియా సప్లై గురించి రైతులకు ఎన్ని బస్తాలు ఇస్తున్నారు ఎలా ఇస్తున్నారు ఈపాస్ ద్వారానే కచ్చితంగా ఎంట్రీ చేసి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.అలాగే ఎం.ఆర్.పి. రేట్లకే అమ్మాలని చెప్పారు.డీఏఓ సక్రియనాయక్,ఎడిఏ సంగీత లక్ష్మి రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందుబాటులో ఉంచాలని చెప్పారు.చైర్మన్ ఎస్.తిమ్మారెడ్డి తో డిసిఓ జి.శ్రీనివాసులు గసంఘం యొక్క వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకుండా చూడాలని చూచించారు.ఈ కార్యక్రమంలోఎంఎఓరాజశేఖర్,అసిస్టెంట్ రిజిస్ట్రార్ మహేష్ గారు,ఎయిఓ కిషోర్, రాహుల్,సంఘ సెక్రటరీ, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట గుట్టలు మాయం చేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూనియోజకవర్గం దండేపల్లి మండలం, రెబ్బెనపల్లి నెల్కి వెంకటాపూర్ గ్రామంలో కొండలను మాయం చేస్తున్న అధికార పార్టీ నాయకులు. రెబ్బనపల్లి గ్రామ శివారులో ని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్:9 లో 10 మీటర్ల ఎత్తు ఉన్న గుట్ట మరియు నెల్కి వెంకటాపూర్ గ్రామం అందుగుల పేట శివారు నెంబర్:521 %ఁ% 444 లోని గుట్ట మధ్యలో ఎకరాలలో రెండు మీటర్ల లోతు తీసి వేలాది మట్టి టిప్పర్లు ఎలాంటి అనుమతి లేకుండా కోట్ల విలువచేసే మట్టిని అక్రమంగా తవ్వుతూ సొంత జేబులకు నింపుకుంటున్నారు. అసలు ఎక్కడైనా మట్టి తీయాలంటే దాని టెండర్ పిలిస్తే,అది ఆక్షన్ ద్వారా అమలు అయితే కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది అలా కాకుండా కేవలం ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుల జేబులు నింపడానికి అక్రమంగా మట్టి తీసి అమ్ముకుంటున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు రాత్రి లేదు, పగలలేదు టిప్పర్ల మీద టిప్పర్లు తిరుగుతూనే ఉన్నాయి . ఒక్కొక్క టిప్పర్ సుమారుగా 5000 రూపాయల తో వేలాది టిప్పర్ల మట్టి అమ్ముకుంటున్నారు.ఇన్ని జరుగుతున్నా, అక్కడున్న అధికారులు, మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ఎవ్వరు కూడా పట్టించుకోకుండా ఈయాల గుట్టంతా కాళీ అయిన తర్వాత అయ్యయ్యో కాళీ అయింది ఇది మా పర్మిషన్ లేదు, మేం చర్యలు తీసుకుంటాం,ఇది అక్రమం అన్యాయం అని నాటకాలు ఆడుతున్నారు.తక్షణమే దీనిమీద స్పందించి మైనింగ్, రెవెన్యూ, పోలీసులు, కనుక ఆ కాంగ్రెస్ నాయకుల మీద చర్య తీసుకోకపోతే ప్రభుత్వానికి రావలసిన డబ్బును అక్రమార్కులతో, కట్టియ్యకపోతే మేము మీద పోరాటం చేస్తాం భవిష్యత్తులో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ అక్రమానికి పాల్పడ్డ వారికి తగిన బుద్ధి చెప్తాం,చూసి చూడనట్టు వదిలిపెట్టిన అధికారులను కచ్చితంగా సస్పెండ్ చేయించి తీరుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు





# జర్నలిస్టులు లేకుంటే పార్టీలు లేవు... నాయకుడు లేడు

జర్నలిస్ట్ కేపీ వాహనం పై దాడి బాధాకరం తెలంగాణలో మీడియాపై దాడులు మంచి సంస్కృతి కాదు... మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.. షాద్నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజపాషా (కే పి) షాద్నగర్ లో.. వార్తలు ఉన్నది ఉన్నట్టు రాస్తుంటే.. కొంతమంది దుండగులు.. వాహనం ధ్వంసం చేయడం అద్దాలు పగలగొట్టడం.. మంచి చర్య కాదని.. సీనియర్ జర్నలిస్ట్ స్టిక్కర్ శ్రీకాంత్ తెలియజేస్తూ.. జర్నలిస్టులు లేకుంటే పార్టీలు వెలుగులోకి రావు.. జర్నలిస్టులు లేకుంటే నాయకులు పుట్టరు.. అలాంటి జర్నలిస్టులపై దాడులు ఎంతవరకు ప్రశ్నించారు. జర్నలిస్టు వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనలో షాద్ నగర్ లో.. సీనియర్ జర్నలిస్ట్...తో.. మహేశ్వరం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ భేటీ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు వ్యతిరేక వార్తలు రాస్తే చట్టపరంగా వెళ్లాలి.. లేదా పత్రిక పరంగా ఖండించాలి.. అంతే తప్ప అప్రజాస్వామికంగా దాడులకు పాల్పడడం సరికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇలాంటి చర్యలను సహించ కూడదని, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నిజాలు రాసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ప్రజాసంఘాల ద్వారా అండగా ఉంటామని, వారి తరఫున పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేపీ వాహనంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని కానీ జర్నలిస్టులు శాశ్వతం అని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనాలను సహించబోమని నిందితులు ఎవరైనా చట్టపరంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# వసతి గృహ విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై23 // హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హాస్టల్స్ అడ్వైజరి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,హాస్టల్ లోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండే విధంగా చూడాలని వార్డన్లకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని,అలాగే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస వసతులు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు.కొన్ని హాస్టళ్లలో డ్రైనేజీ మరియు కంపాండ్ వాల్స్ సమస్య తమ దృష్టికి వచ్చాయని త్వరలోనే దశల వారీగా వాటిని పరిష్కరిస్తానని చెప్పారు.10వ తరగతి విద్యార్థుల తరగతుల బోదనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు.వసతి గృహంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి టి డి ఓ నీలిమ,మెదక్ ఏ బి సబ్ డి ఏ ఓ గంగాకిషన్,సంగారెడ్డి ఎబి సబ్ డి ఈ ఓ జ్యోతి,ఏం ఈ ఓ తారసింగ్,బుచ్చనాయక్, లింగేశ్వర్లు పాల్గొన్నారు

# మోహన్ రేపాల కు స్వాగతం పలికిన లైన్స్ క్లబ్ఆఫ్ చౌటుప్పల్




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవఆధ్వర్యంలో అమెరికాలో ప్రమాణం స్వీకారం చేసుకొని వచ్చినటువంటి మల్టిపుల్ జెఎల్టి కోఆర్డినేటర్ లయన్ పిఎమ్ జెఎఫ్ మదన్ మోహన్ రేపాల ని లైన్స్ క్లబ్ చౌటుప్పల్ తిరందాసు జగన్ అధ్యక్షతన గురుకులం స్కూల్ చౌటుప్పల్ నందు స్వాగతం పలకడం జరిగింది చేతుల మీదుగా విద్యార్థులకు డిక్షనరీ పంపిణీ చేయడం జరిగింది డిక్షనరీ దాత కామ్ శెట్టి భాస్కర మరియు అధ్యక్షుడు తిరం దాసు జగన్ వారి కుమారుడు తిరందాస్ ఆశ్రిత రామ్ జన్మదిన సందర్భంగా అమ్మ నాన్న ఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులు మాజీ గవర్నర్ లయన్ పి ఎం జే ఎఫ తీగల మోహన్ రావు ఆర్ సి, పి ఎం జీ ఎఫ్ చెరుపల్లి నరసింహులు జెడ్ సి శ్రీనివాస్ చారి చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి ప్రకాష్ అధ్యక్షుడు తిరందాసు జగన్సెక్రటరీ భాషా ట్రెజర్ మంగయ్య డిస్టిక్ లైన్స్ క్లబ్ మెంబర్స్ లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ డిస్టిక్ మెంబర్స్ మోగదాల రమేష్ ఫాస్ట్ పిఎస్టిలో ఆంజనేయులు ప్రశాంత్ మరియు రైన్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సభ్యులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి కంప్యూటర్ నేర్చుకోవాలి




పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి రుసుంపల్లి యుపిఎస్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభంగండీడ్ జులై 23ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు విద్యార్థులు ప్రతి ఒక్కరూ కంప్యూటర్ నేర్చుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గండీడ్ మండలం రుసుంపల్లి యుపిఎస్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి .రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం తో పోటీ పడాలంటే చదువుతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతైనా అవసరమని ప్రతి విద్యార్థి కంప్యూటర్ నేర్చుకొని దానిపై పరిజ్ఞానం కలిగి ఉండాలని ప్రారంభిస్తున్న ఈకంప్యూటర్ ల్యాబ్ ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో. ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బాలు యాదవ్, మండల విద్యాధికారి జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్, టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ శ్రేణులు పోటీలో ఉండాలి

బీజేపీ మండల కార్యశాల ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుజరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచుల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేసే విధంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బోనకల్ మండల కార్యశాల మండల అధ్యక్షులు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసేలా ఎక్కువ ఓట్లు సాధించి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించారు. అన్ని ఎంపీటీసీ స్థానాల్లో జడ్పిటిసి స్థానంలో అన్ని గ్రామ పంచాయతీల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని దీనికి తగిన విధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా కార్యశాల జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు మండల స్థానిక సంస్థల ప్రబారీగా మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి కన్వీనర్ మందపల్లి పాపారావు ఎస్ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి యువమోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరుశురాం ప్రధాన కార్యదర్శి దొంతు రాధాకృష్ణ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు మరీదు పరశురాముడు సీనియర్ నాయకులు బోయినపల్లి గోపాల్ ఉపాధ్యక్షులు బంధం నాగేశ్వరావు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వజ్రాల మల్లచారి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దొంతేబోయిన సురేష్ సీనియర్ నాయకులు మామిళ్ళ కోటేశ్వరరావు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బొల్లెపోగు నరేష్ వేల్పుల కృష్ణ బెజవాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్.. మహమ్మద్ అయాజ్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, పిట్టలవాడ, క్రిష్ణ కాలనీ, అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ లోతట్టు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సిడిఏంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే, జూన్ నెలలో డ్రైన్ లోని షిల్ట్ ను ముందుగానే తొలగించడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ సిబ్బందిని మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైన సమయంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈ ఈ శ్రీకాంత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ గారిపై చేసిన అసత్య ఆరోపణలకు కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

ఈటల సోల్జర్స్ యువ నాయకులు గట్టు రాకేష్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్/ హుజురాబాద్ ప్రతినిధి / రాజు యాదవ్



గత 25 సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఎదురులేని నాయకుడిగా ఎదిగిన ఈటల రాజేందర్ ప్రజల అభిమానం, విశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 1200 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా ఆయనను కలిసి మాట్లాడిన సందర్భంగా ఈటల రాజేందర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ లో బీజేపీ జెండా ఎగరవేస్తా ప్రకటించడం జరిగింది.అయితే, కౌశిక్ రెడ్డి నిన్న నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈటల రాజేందర్ పై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యం, అనుచితం. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఒక ప్రజాస్వామిక వ్యవస్థలో తగదు. ప్రజల్లో విశ్వాసం ఉన్న నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం రాజకీయ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.ఈటల 25,000 ఎక్కడ ఎవరికి ఇచ్చారో నిరూపించాలి లేకపోతే, హుజురాబాద్ చెల్పూర్ హనుమాన్ టెంపుల్ లో తడి బట్టలతో సహా వెళ్లి ప్రమాణం చేయడానికి నేను సిద్ధం, నువ్వు సిద్ధమా?రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఈటల రాజేందర్ బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ప్రజలు కూడా అదే దిశగా తీర్పు ఇవ్వబోతున్నారు.నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, "చస్తా" అంటూ బెదిరింపులతో గెలిచిన మీరు, ఈటల రాజేందర్ పై మాట్లాడే నైతిక హక్కు లేదు.ప్రజల మద్దతుతో, పారదర్శకతతో, ప్రజాస్వామిక విలువలతో ఎదిగిన నాయకుడు ఈటల రాజేందర్. అలాంటి వ్యక్తిపై అనవసర వ్యాఖ్యలు చేయడం మీ స్థాయిని చూపుతుంది కానీ ఈటల స్థాయికి ఏ మాత్రం దగ్గర కాదు.తెలంగాణ ఉద్యమం చేసిన చరిత ఈటల ది ఉద్యమ కారుల మీద రాళ్లు విసిరిన చరిత్ర మీది కౌశిక్ రెడ్డి. అని ఈటల సోల్జర్స్ నాయకులు గట్టు రాకేష్ గౌడ్ తెలిపారు



# గండీడ్ మండల ఆర్.ఐ గారికి మెమోరండం ఇచ్చిన టిఎస్ యుటిఎఫ్ నాయకులు

గండీడ్ జులై 23 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంఉద్యోగ,ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యు ఎస్ పి సి) మూడు దశల పోరాటంలో భాగంగా ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లా టీ ఎస్ యు టి ఎఫ్ గండీడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ (ఆర్ ఐ ) గారికి మెమోరండం సమర్పించడమైనది. మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, మరియు ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి గెజిటెడ్ హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ప్రైమరీ హెడ్మాస్టర్ ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చెయ్యాలి జీవో నెంబర్ 25ను సవరించాలి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి ఉన్నత పాఠశాల సబ్జెక్టు వర్కులోడుకు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలి సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాల జీతాన్ని వెంటనే చెల్లించాలి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను బేసిక్ పే అమలు చేయాలి మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 ద్వారా వేతనాలు చెల్లించాలి జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలి గురుకుల పాఠశాలలో టైం టేబుల్ శాస్త్రీయంగా సవరించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అనుకూలంగా మార్పు చేయాలి పైన పేర్కొన్న డిమాండ్లన్నీ కూడా పరిష్కారం చేయాలని అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సీనియర్ నాయకులు లావుడ్యా సేవియా,మండల ఉపాధ్యక్షులు అంకిల్ల గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ లేవట్లకు అనుమతులుఎలావచ్చాయి

జెల్ పల్లి మున్సిపల్ కమిషనర్ కి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల పరిధి బాలాపూర్ గ్రామంలో. ఇతర సర్వే నంబర్లలో బాలాపూర్ పెద్ద చెరువులోకి వెళ్లి కాలువ పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా మార్చేశారు మరియు జల్ పల్లి మున్సిపాలిటీ. పాడి షరీఫ్. బడంగ్పేట్ నగర పంచాయతీ పరిధి మామిడిపల్లి ఇదే పరిస్థితి ఇలాంటి అనుమతులు లేకుండా కాలువలు పూడ్చి కబ్జాల గురి చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు మున్సిపల్ నుంచి గాని నగర పంచాయతీ నుంచి గాని.ఎలాంటి అనుమతులు లేకుండా. గతంలో ఉన్న గ్రామపంచాయతీ. సర్పంచ్ సంతకాల అనుమతులతో అక్రమ లేవట్లు చేస్తూ రెండు మూడు ఎకరాలు కొనుగోలు చేసి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కలుపుకొని ఆక్రమిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరియు వాళ్లకు మద్దతుగా రాజకీయ నాయకులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ అక్రమాకులపై కఠినమైన చర్యలు తీసుకొని అక్రమ లేవట్లను మరియు కబ్జాలకు గురి చేసిన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని మరియు ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమ లేవట్లను ఆపాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ జల్ పల్లి మున్సిపాలిటీ బడంగ్పేట్ నగర పంచాయతీ. పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వస్తావని. ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బుర్ర రవి మాదిగ. సీనియర్ నాయకులు ముస్కూరి సుధాకర్ మాదిగ. వై యాదగిరి మాదిగ. ఆదిలా అమ్రుష్ మాదిగ. పాల్గొన్నారు



# మర్రిగూడ మండల కేంద్రంలో 1492 కొత్తరేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ మండలంలోని కొండల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం కొత్త రేషన్ కార్డుల ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పౌరసరఫరాల శాఖ అధికారి డిటి రఘునందన్, మర్రిగూడ మండల ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య మండల వ్యాప్తంగా 1492 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమ నేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీమాజీ జడ్పిటిసిలు పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు 1492 కొత్తరేషన్ కార్డులను పంపిణీ చేశారు.

# మధిర పట్టణ అభివృద్ధిని చూడలేకపోతున్న కళ్ళున్న కబోధులు బిఆర్ఎస్ నాయకులు

కమిషన్లకే రారాజు మీ కేసీఆర్. :- సూరం శెట్టి కిషోర్ ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



పచ్చకామెర్లు అయిన వాళ్ళకి లోకమంతా పచ్చగా కనబడినట్లు గత పది సంవత్సరాల్లో కాళేశ్వరం తో పాటు అనేక రకాల ప్రాజెక్టుల్లో 50 శాతం కంటే పై నే కమిషన్లు పొంది ఈరోజు అధికారం మార్పిడి జరగగానే అవి రావటం లేదనేటువంటి బాధతో అధికార పార్టీ నాయకుల మీద బురద జల్లే ఉద్దేశంతో దిగజారుడు మాటలు మాట్లాడుతున్న బిజెపి బీ టీం నాయకుల్లారా నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడండి 2014 కంటే మధిర అభివృద్ధి ఏమిటో 2014 తర్వాత మధిర అభివృద్ధి ఏంటో మధిరలోనే బహిరంగంగా తేల్చుకుందాం రండి మీ పార్టీ రాష్ట్రంలో ఉనికే కోల్పోతున్న తరుణంలో మీ ఉనికి కోసం విమర్శలు చేసినట్టుగా ప్రజలందరూ భావిస్తున్నారు అసలు కమిషన్ల పార్టీయే మీది కమిషన్లకు నాయకుడే మీ కేసీఆర్ కాళేశ్వరం కట్టి అందులో దాదాపు 50% కమిషన్ తీసుకోవడం వల్ల కట్టిన రెండో సంవత్సరమే కూలిపోయింది ఇది ప్రజలందరూ చూస్తూనే ఉన్నారు దీని కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుత అధికార పార్టీ మీద మీరు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ నాయకులకు ఏటీఎంగా మారిందని ప్రజలందరికి తెలిసిన సత్యమే భట్టి విక్రమార్క ప్రతిపక్ష నాయకులుగా ఉండి నిధులు విడుదల ఇచ్చామని డబ్బాలు పలుకుతున్నారు కేంద్రం నుండి వచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు తప్ప ఎమ్మెల్యే గ్రాండ్స్ గా స్టేట్ గవర్నమెంట్ నిధులు ఎన్ని ఇచ్చారు ఎక్కడ ఇచ్చారు మధిర నియోజకవర్గం లో అవి ఎక్కడ ఖర్చు పెట్టారు చర్చిద్దాం రండి మదిరలో 80% సిసి రోడ్లు మేం నిర్మించాము చెప్తున్నారు కానీ 2014 కల్లా మదిర పట్టణంలో 50 శాతం సిసి రోడ్లను నిర్మించి%శీ%ది కాంగ్రెస్ పార్టీ గడిచిన పదేళ్లలో మీరు చేసింది కేవలం 10 నుంచి 15% సిసి రోడ్ల నిర్మాణం మాత్రమే ఇంకా మధిరలో 40% సిసి రోడ్లను నిర్మించాల్సి ఉందన్న విషయం మీకు తెలుసా. మధిరలో అత్యధిక సాంకేతిక విజ్ఞానంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ సిస్టం గురించి విమర్శిస్తున్న మీరు మరో ఆరు నెలలు తర్వాత తెలుస్తుంది మధిర అండర్ గ్రౌండ్ వ్యవస్థ యొక్క పనితీరు అది తెలియక చెట్టు మీద కాకులు వలె కావు కావు మని అరుస్తూ విమర్శిస్తున్నారు 10 సంవత్సరాల నుండి మధిర రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద కనీసం రిపేరు కూడా చేయించనీ మీరు కేవలం గోడలకు రంగులు వేసి నిధులు జేబులో వేసుకున్న ఘనత మీదైతే ఈరోజు రైల్వే ఓవర్ బ్రిడ్జి కు మరమ్మత్తులు చేయించి ప్రజలందరూ కూడా సౌకర్యవంతంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పై ఎటువంటి ఆటంకం లేకుండా ప్రయాణం చేసే విధంగా ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పూర్తి చేయించగలిగారు.ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పట్టణ కాంగ్రెస్ నాయకుల ఎస్ కే జహంగీర్ తలుపుల వెంకటేశ్వర్లు శాసనాల శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

# 4,30,800 రూపాయల విలువగల ఆర్చరీ కాంపౌండ్ బో పంపిణీ చేసిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ కు 4,30,800 రూపాయల విలువ గల అంతర్జాతీయ స్టాండర్డ్ తో కూడిన కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన దానిపర్తి యశ్వంత్ ఆర్చరీలో పోటీలలో పాల్గొనేందుకు తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 30 వేల 800 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థి భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారుడుగా ఎదగాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని తద్వారా పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.



# ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో అమ్మవారి పాలరం బండి ఊరేగింపు,

అమ్మవారి పలారం బండి,తొట్టెల ఊరేగింపుల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 23,పటాన్‌చెరు పట్టణంలో ముదిరాజ్ సంఘం మరియు ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పలారం బండి మరియు తొట్టెల ఊరేగింపుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పాల్గొని, భక్తజనులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముదిరాజ్ సంఘం నేతలు, యువత, మహిళలు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పల్లకీలు, పూర్ణకుంభాలతో ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ సామాజిక స్థిరత్వానికి అర్చనలు, సంస్కృతీ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యం కలిగి ఉన్నాయి అని అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 24 జులై 2025




## విద్యార్థినిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: పాము కాటుకు గురై వైద్య చికిత్సలు చేయించుకొని కోలుకున్న విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను బుధవారం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఇటీవల దుమ్ముగూడెం మండలం గౌరవరం ఆశ్రమ పాఠశాల లో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని కంగాల నవ్య పాముకాటుకు గురవడంతో తీవ్ర అస్వస్థకు గురైంది. ఈ నేపథ్యంలోనే భద్రాచలంలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నవ్యను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును విద్యార్థిని అడిగి, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గౌరారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాల, వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. ఈ సందరరేలో పాఠశాల పరిశుభ్రత, వర్షాకాలం పాములు క్రిమిసంహారక కీటకాలు సంచరించడం వల్ల విద్యార్థులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డెన్ తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులు వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నటరాజ స్వామి, తెల్ల హరిక ృష? , జిల్లా మీడియాని కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ధి దేవ , మాజీ సర్పంచ్ మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కంగాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సందీప్ రెడ్డి,కంగాల లక్ష్మణ్,నాగరాజు, గడ్డం క ృష? పాల్గొన్నారు.



## మహేశ్వరం మండల స్థానిక సంస్థల ఎన్నికల యొక్క మండల వర్క్ షాప్

మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షులు యాదేశ్ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల నాయకులకు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా శాఖ పిలుపు మేరకు స్థానిక సంస్థల ఎన్నికల యొక్క మండల వర్కుషాప్ రేపు మధ్యాహ్నం 12:30 పీఎం గంటలకు అమీర్ పేట్ బస్వా జంగయ్య ఫంక్షన్ హాల్ యందు నిర్వహించబడుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ అందేలా శ్రీరాములు యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, కిసన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్, మండల ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మండల ఎన్నికల కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, మరియు రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారు. కావునఇట్టి కార్యశాలకు మండలం లో ఉన్న రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నాను..యదేశ్ బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు



## మానవపాడు నూతన ఎంపీడీవోగా రాఘవ.

ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీనాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. అఖిల భారత కాంగ్రెస్ పార్టీకార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ.సంపత్,కుమార్,ఆదేశాలమేరకు,మానవపాడుమండలానికిబదిలీపై వచ్చిననూతనఎంపీడీవోఎం.రాఘవనుకాంగ్రెస్,పార్టీనాయకులుఘనంగా సన్మానించారు. ఇంతకుముందుఈయన ఉమ్మడిమహబూబ్,నగర్ జిల్లాలోని ఇటిక్యాల మండలానికి(రెండు)సార్లుఎంపీడీవోగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లె పోగు రమేష్ జల్లాపురం మనోహర్,బాబు,ఖాజావలి మద్దూర్ కాంగ్రెస్ పార్టీనాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుజగ్గులప్రభాకర్,తదితరులుపాల్గొన్నారు.



## వర్షాకాల సమస్యలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

పెండింగ్ పనులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్, జూలై 23 (ప్రజా గొంతుక ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వర్షాకాలం నేపథ్యంలో తలెత్తే సమస్యలు, అభివ ృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ మంగళవారం క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యుఎస్ అధికారులతోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. "డ్రైనేజీ బ్లాకులు నివారణకు ముందస్తు చర్యలు తీసుకోండి"ఎమ్మెల్యే మాట్లాడుతూ "వర్షాకాలంలో డ్రైనేజీలు బ్లాక్ కావడం, రోడ్లపై నీరు నిలవడం వంటి సమస్యలు తీవ్రమవుతాయి. ఇవి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించకుండా అధికారులు ముందే అప్రమత్తంగా ఉండాలి," అని ఆదేశించారు. అపరిష్క ృత సమస్యలపై ప్రత్యేక ద ృష్టివివిధ వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివ ృద్ధి పనులను గుర్తించి వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఇదని పేర్కొన్నారు. తడిసి ముద్దవుతున్న కాలనీలకు శాశ్వత పరిష్కారాలు చూపించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోంది. అధికారులు కూడా అదే దిశగా పనిచేయాలి," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించండిప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా మెరుగైన యంత్రాంగం అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్నవారు జీహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికిరణ్,హెచ్ఎమ్డబ్ల్యుఎస్ మేనేజర్ లక్ష్మిఈఈ నరేంద్ర,ఇతర సంబంధిత శాఖల అధికారులు



## ఘనంగా ముగిసిన బంజారా తీజ్ పండుగ శ్రావణ మాసంలో జరిగే పండుగ తేదీ ఖరారు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ తెరాస పార్టీ ఇంచార్జీ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బంజర సేవా సంఘం అధ్యక్షుడుధర్మానాయక్ ఆధ్వర్యంలో 250 మందిబంజర ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని అతి ముఖ్యమైన పండుగ సీతల పండుగ సోమవారం 21/07/2025 నాడు ప్రారంభం చేయడం జరిగింది. మంగళవారం 22/07/2025 నాడు పండుగ విజయవంతంగా ముగిసింది. శ్రావణమాసంలో జరిగే సీతల పండుగ తేదీలను ఖరారు చేస్తూ, శుక్రవారం రోజు 8/08/2025 నుంచి 16/08/2025 శనివారం రోజు వరకు పవిత్ర తీజ్, జై మెరమ్మ యాడి జై సేవాలాల్ మహారాజ్ సేనా రామ్ రామ్ అని భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని, ఉత్సవంలో పాల్గొన్న బంజర సోదరి సోదరీమణులు తీజ్, సీతల పండుగ కు ప్రతి సభ్యుడు 1800/- రూపాయలు ఇవ్వగలరని మనవి. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం అధ్యక్షుడు డి. ధర్మానాయక్, ముఖ్య కార్యదర్శి భానోత్ మాన్ సింగ్ ,ప్రధాన కార్యదర్శి బి. మాన్ సింగ్, ఉపాధ్యక్షులు కేతవత్ జయరాం నాయక్, సలహాదారుడు బి. శంకర్ నాయక్, అదనపు కార్యదర్శి బి. రాజేందర్ నాయక్, ప్రచార కార్యదర్శి బి. హెూతి రామ్ తదితరులు పాల్గొన్నారు.



## నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులుగౌడ్ తండ్రి యాదయ్యగౌడ్ మృతి.

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ హనుమగళ్ళ చంద్రయ్య,ఎమ్మె సత్యనారాయణ నివాళి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ సంగెం ఆంజనేయులు గౌడ్ తండ్రి సంగెం యాదయ్య గౌడ్ (85) అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమ గళ్ళ చంద్రయ్య,ఎమ్మె సత్యనారాయణ గురువారం వారి స్వగ్రామానికి చేరుకుని యాదయ్య గౌడ్ మృతదేహానికి పుష్పాంజలులు సమర్పించి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,ఈ విషాద సమయంలో తమ పూర్తి సంఘీభావం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు కర్ణప్ప, మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,జలాకృష్ణ ఎమ్మె అజయ్,కుమ్మరిగూడెం పాండు,ఎమ్మె వెంకటయ్య,జామకాయల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

" సుర్వి యాదయ్య గౌడ్ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ హైదరాబాద్ నంది నగర్ ఇంట్లో అడ్వాన్స్ గా కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకునే తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు లగ్గాచర్ల రైతు బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్య పాల్పడుద్దని పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని పలుసార్లు డిమాండ్ చేయడం హైడ్రా బాధితులకు అండగా ఆటో కార్మికులకు అండగా నిరుద్యోగులకు అండగా గ్రామపంచాయతీ కార్మికులకు ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరబెట్టాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న తెలంగాణ రాష్ట్ర



తొలి మాజీ ఐటీ మున్సిపల్ శాఖ మినిస్టర్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్న కు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ అతి త్వరలో ఈ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియమితులు కావాలని యాలాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని వేడుకుంటున్నాను

## రవితేజ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్,(జులై 23)సూర్యాపేట : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని కాసరబాద సమీపంలోని అపూర్వ బదిరుల పాఠశాలలో బిఆర్ ఎస్ యువజన నాయకులు వెన్న




రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేసిన అనంతరం నోట్ పుస్తకాలను విద్యార్థులకు కావాల్సిన ఉపకరణలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్ కేటీఆర్ మాత్రమేనని , రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఆగమ్య గోచరంగా మారిందన్నారు. రానుంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కెప్టెన్ లక్ష్మీ సైగల్ మనకు స్ఫూర్తిదాయకం

గౌరరాజు ధనలక్ష్మి ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్ /మధిర



ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల మల్లవరం గ్రామంలో కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వర్ధంతి ఐద్వా మహిళా సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు గౌడ రాజు ధనలక్ష్మి మాట్లాడుతూ నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో నిర్వహించిన ఆజాద్ హింద్ పౌజు దళం నందు కీలకమైన బాధ్యతలు నిర్వహించిన ఉక్కు మహిళ వీర వనిత కెప్టెన్ లక్ష్మీ సెహగల్ ఆమె మనకు స్ఫూర్తినిస్తున్నారని అన్నారు. నేటి మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆమె స్ఫూర్తితో మనం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘం నాయకురాలు గుండ్లపల్లి రమణ సైదమ్మ ఎస్.కె మదర్ బి ఎస్ కే సైదమ్మ అలివేలు మరియు ఇతర మహిళా సంఘం నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మీ స్వలాభం కోసం ఇంతకు దిగజారుతారా..?

**ప్రెస్ అకాడమీ తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు**
**టీయూడబ్ల్యూజే పై ఆగ్రహం వ్యక్తం చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్**
**ప్రెస్ అకాడమీ నిర్వహించే శిక్షణ తరగతులకు యూనియన్ మీ పేరు ఎందుకు..?**
**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు**
**తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో జర్నలిస్టుల ఆందోళన**



ప్రజా గొంతుక ప్రతినిధి,తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు పునఃశ్చరణ తరగతులను నిర్వహించాల్సి ఉండగా ఓ యూనియన్ స్వలాభం కోసం వారి సహకారంతో మిగతా జర్నలిస్టు సంఘాలను తప్పుదోవ పట్టిస్తు ఇంతకు దిగజారుతారా అని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్యలను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా విలేకరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బుధవారం ప్రెస్ అకాడమీ కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు అక్కడికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పునఃశ్చరణ తరగతులను టియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బ్యానర్ ఏర్పాటు చేయడం పట్ల మిగతా సంఘం నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ డౌన్ డౌన్, ఏకపక్ష నిర్ణయాలు నశించాలి అంటూ జర్నలిస్టులు తమ నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ చైర్మన్ నిర్ణయాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న విలేకరుల పునఃశ్చరణ తరగతులను పియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో వారి సహకారంతో జరుగుతున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను ఒక యూనియన్ కు ఆపాదిస్తూ ప్రచారం చేసుకోవడం తగదన్నారు. అదేవిధంగా కొంతమంది జర్నలిస్టులను మాత్రమే పిలుచుకొని వారికి అనుకూలంగా ఉన్నవారితో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం ఏమిటని ఫెడరేషన్ నాయకులు సైదులు ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో 1100 మందికి అక్రిడేషన్ కార్డులు ఉండగా కొంతమందిని పిలుచుకొని తరగతిలో ఏర్పాటు చేసుకోవడం అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇలాంటి నిర్ణయాలతో మిగతా జర్నలిస్టుల మనోభావాలను ప్రెస్ అకాడమీ దెబ్బతీయడం సమంజసం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సుమారు 70 మందిని ఎంచుకోవడంలో ఆంతర్యం ఏమిటని మిగతావారు అక్రిడేషన్ జర్నలిస్టులు లేరా వారు శిక్షణ తరగతులకు పనికిరారా అని సైదులు ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో పెస అకాడమీ చైర్మన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చైర్మన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులతో పాటు రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్ జిల్లా కమిటీ నాయకులు దేవేందర్ నరసింహారెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్, రాజేంద్రనగర్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా ఆమనగల్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు ఈ ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# అమ్మవారు పలారం బండ్ల ఊరేగింపు,

కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జులై 23,పటాన్చెరు నియోజకవర్గంలో ఆషాఢ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించినపలు పలారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు,పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, శ్రీధర్ చారి,కృష్ణన్న,శివశంకర్ నవీన్ యాదవ్, అరుణ్ తదితరులుఈ పండుగ సందర్భంగా పాల్గొని,సాంప్రదాయ వేడుకలకు శోభను తెచ్చారు,అమ్మవారి ఆశీస్సులతో అందరికీ ఆరోగ్యం, శాంతి, సమృద్ధి కలగాలని కోరుకున్నారు,

# డిటిఎఫ్ సభ్యత్వ నమోదు లో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలి...



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 23 జులై 2025.చెన్నారావుపేట, జూలై 23 రోజున , డిటిఎఫ్ సభ్యత్వ నమోదులో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య కోరారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో డిటిఎఫ్ సభ్యత్వ నమోదును చేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం జరిగే పోరాటంలో డిటిఎఫ్ ముందుండి పోరాడుతుందన్నారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న డిటిఎఫ్ లో ఉపాధ్యాయులు సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్. ఉమాశంకర్, జిల్లా కౌన్సిలర్లు యాకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీలు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు సభ్యత్వం కార్యక్రమం ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి




ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామాల్లో మన ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాల లో పి ఆర్ టి యు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కందుకూరు మండల పిఆర్టియూ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దేవేందర్ , గౌరవ అధ్యక్షులు శ్రబుచ్చప్ప , అసోసియేట్ కట్ట గోపాల్ , ధనంజయ , గోవర్ధన్ మరియు రవీందర్ రెడ్డి మా పాఠశాలను సందర్శించి, కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మనాయక్ , ఉపాధ్యాయులు శ్రీకాంత్ మరియు భరత్ పాల్గొని సహకరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షా...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయములో దిశస్టర్ మానేజ్మెంట్ (విపత్తు నిర్వహణ ) పైన పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు.మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షం దృష్ట్యా మండలములో వున్న కల్వర్టుల దగ్గర ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా ఉండటానికి ఇంచార్జ్ లను నియమించామని శితలావస్థలో వున్న ఇండ్లను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షామండలములో వున్న తాపి మేస్త్రి లతో సమావేశం నిర్వహించడం జరిగినది. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం మాత్రమే లబ్ధిదారుల నుండి డబ్బులు సేకరించాలని తాపి మేస్త్రీలకు సూచించడం జరిగినది.నిబంధనలు అతిక్రమించి ఎక్కువ డబ్బులు వసూలు చేసినచో కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో జి,తిరుపతి, తహసీల్దార్దీరజ్ కుమార, ఎస్ఐ దీకొండ, రమేష్, ఎం పి ఓ,యం. డి షబ్బీర్ పాష, వసంత, ఏఈ హౌసింగ్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# విద్యాసంస్థల బంద్ విజయవంతం.

## పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను బుధవారం విజయవంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు పివైఎల్ నాయకులు బండి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని ఎయిడెడ్ పాఠశాలలకు నిధులను కేటాయించాలని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని అద్దె భవనాలలో కొనసాగుతున్న వసతి గృహాలను సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని విద్యా కమిషన్ సిఫారసు చేసిన సూచనలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే భవిష్యత్తులో ప్రత్యక్షమైన ఆందోళనలకు పిలుపునిస్తామని ఎమ్మెల్యే ఎంపీ మినిస్టర్ ఇండ్ల ముట్టడిలకు పిలుపునిస్తామని తెలిపారు. ఈ బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు లెనిన్, మాధవ్, శ్రావణ్ శివ, జస్వంత్ వినయ్ సంతోష్, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం రొప్పికుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,జడ్పిహెచ్ఎస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్, కమన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథాలయాలను ప్రారంభించారు. ఐ.ఎఫ్.పి.బీ. ప్యానెల్స్ ద్వారా పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయం లోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు. పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేశారు. సకాలంలో పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు కమాన్ పూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవి సింగ్, కమాన్ పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి మారుతి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డి.ఈ . దస్తగిరి,ఎం.ఎల్.హెచ్.పి. డాక్టర్ సంగీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి .




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం లో మత్తు పదార్థాలకు ఆన్లైన్ బెట్టింగ్స్ , లోన్ యాప్ నుంచి యువత దూరంగా ఉండాలని మర్రిగూడ మండల ఎస్సై .ఏ .కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ నల్గొండ కమిటీ ఆధ్వర్యంలో జులై 24నుంచి ఆగస్టు 2 వరకు సైకిల్ యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు సంబంధించిన పోస్టర్న నాయకులు తో కలిసి బుధవారం ఆవిష్కరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సొంత గూటికి చేరిన మర్రిగూడమాజీ ఎంపీపీ

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ తాజా మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మరియు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ గారి సమక్షంలో అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు%ా%.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటూ జగన్, జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహా, పిఏసిఎస్ డైరెక్టర్ మేకల గోవర్ధన్, యంజాల యాదగిరి, చెల్లం వెంకటేష్, జిల్లా శివ తదితరులు పాల్గొన్నారు.




# మధిర డిపోలో మహాలక్ష్మి సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంపై రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యంలో  మధిర బస్ స్టాండ్ లో మహాలక్ష్మి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాంబాబు (తహసీల్దార్ ) సంపత్ కుమార్ (మునిసిపల్ కమిషనర్ ) బండారు నరసింహారావు( ఏఎంసి –చైర్మెన్) ఐలూరి సత్యనారాయణ రెడ్డి ( ఏఎంసి వైస్ చైర్మెన్) సూరం శెట్టి కిషోర్ ( కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు) అద్దంకి రవికుమార్ ( ఏఎంసీ డైరెక్టర్ ) లను ఆహ్వానించడం జరిగింది. అందులో భాగంగా ప్రతిరోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలు మరియు విద్యార్థులు మరియు కూరగాయలు అమ్మే మహిళలు ను సత్కరించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే విద్యార్థులతో మహాలక్ష్మి పథకంపై వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. అందులో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే మహిళలు మహాలక్ష్మి పథకంపై వారి యొక్క సందేశాన్ని చాలా చక్కగా వారి మాటల్లో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ డి శంకర్ రావు గారు మరియు డిపో సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో విజయాన్ని సాధించాలి

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 23 జులై 2025.వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ గంటా రవికుమార్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచన మేరకు, ఈరోజు భారతీయ జనతా పార్టీ చెన్నారావుపేట మండల కార్యాలయంలో, స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమ సమావేశం మండల అధ్యక్షులు శేఖర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా బిజెపి సీనియర్ నాయకులు జలగం రంజిత్ ,గుర్రాల చంద్రమౌళి హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం సమావేశానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ., ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందని, గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తామని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని , బూత్ కమిటీని పటిష్టంగా చేసి,గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ దుంక దువ్వ రంజిత్, మండల ప్రధాన కార్యదర్శులు మురహరి విజయ్, కీసరి సాంబరాజు, ఎస్టి మోర్చా నాయకులు బానోతు వీరమ్మ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదమరిచి వాహనం నడిపితే అనంతలోకానికే..

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్..ఈ దారిలో ఆదమరిచి వాహనాలు నడిపితే అనంతలోకానికి వెళ్లాల్సిందే. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు.నుండి హస్నాబాద్ వెళ్ళుమార్గ మద్య రహదారి. గుంతల మయంగా మారింది.గత కొన్ని రోజుల నుంచి వర్షాలు కురవడం వల్ల రోడ్డు.ముల మలుపులో పెద్దా గుంత పడింది. దీంతో వాహనదారులు రోడ్డుపై వెళ్లాలంటే. భయం భయంగా వాహనాలు నడపాల్సిన పరిస్థితి కనిపిస్తుంది, మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు.ఉన్న ఈ రహదారి, నిత్యం ఈ రోడ్డు మీదుగా ఎక్కువ మొత్తంలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.కొంచెం అజాగ్రత్తగా ఉంటే చాలు ప్రమాదానికి గురి కావాల్సిందే.రోడ్డుపై. కొన్ని ప్రాంతాలలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.దీంతో వాహనదారులు. వాహనాలు నడపాలంటే ఆందోళన చెందుతున్నారు. మూలమలుపులో ఉన్న గుంతలలు తప్పించబోయి. చాలామంది ప్రమాదం బారిన పడుతున్నారు, ప్రాణాలు సైతం పోగొట్టుకునే విధంగా మూలమలుపులో ఈ గుంతలు ఏర్పడుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో రోడ్డు పక్కనే పెద్ద వ్యవసాయ బావులు కూడా ఉన్నాయి. రాత్రి సమయంలో గుంతలు. కానరాక తప్పించబోయి. ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది.కావున సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి. మండల పరిధిలో ఉన్న గ్రామాలలో. ఉన్న గుంతలను. గుర్తించి గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు,



# డ్రైనేజీ పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి ప్రతినిధి జులై 23 (ప్రజాగొంతుక) : డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ హైహ్మద్ నగర్ కాలనీ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తిన డ్రైనేజ్ సమస్యను బుధవారం జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ లతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. అనంతరం డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శులకు తప్పని ఇబ్బందులు



ప్రజా గొంతుక న్యూస్ / ఇల్లంతకుంట ప్రతినిధి/ రాజు యాదవ్ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంతంగా ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని మండల సిపిఎం కార్యదర్శి చెల్పూరి రాము. అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పరిశుద్ధ పనులకు బ్లీచింగ్ పౌడర్, ట్రాక్టర్ డీజిల్, వీధిలైట్లు వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. వివిధ గ్రామాలలో మనుషులపై కోతులు, కుక్కలు, దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడద కోతుల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి – మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 23 జులై 2025 . చెన్నారావుపేట మండల కేంద్రంలో రేపు అనగా తేదీ:24-07-2025. ఉదయం 10: 00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలనీ ,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల ఉపాధ్యక్షులు.మండల అధికార ప్రతినిధి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,మండల ప్రధాన కార్యదర్శులు, మండల యూత్ నాయకులు,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,సొసైటీ చైర్మన్,సొసైటీ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీపీ, మండల నాయకులు.గ్రామ పార్టీ అధ్యక్షులు.మాజీ వార్డ్ మెంబర్లు. కార్యకర్తలు,గ్రామ కమిటీ నాయకులు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు

# గుర్తింపుగా జాతీయ పురస్కారం సినీనటుడు భానుచందర్ చేతుల మీదుగా అవార్డు




షాద్‌నగర్, జూలై 25 (ప్రజా గొంతుక)మార్షల్ ఆర్ట్స్ రంగంలో విశిష్ట సేవలందించిన షాద్‌నగర్‌కు చెందిన మాస్టర్ కేశవ్ గౌడ్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. వై ఎం కె అకాడమీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో 'నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చత్రపతి అవార్డు'ను సినీనటుడు భానుచందర్ చేతుల మీదుగా అందుకున్నారు. వైవిధ్యభరిత సేవలుకేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ ఫౌండర్‌గా గత 21 ఏళ్లుగా వేలాది మందికి ఉచితంగా శిక్షణ ఇచ్చిన కేశవ్ గౌడ్, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ పోటీలకు తయారుచేశారు. ఇప్పటివరకు 5,483 కరాటే టోర్నమెంట్లు నిర్వహించడమే కాకుండా, రెండు అంతర్జాతీయ ఈ-కాటా ఛాంపియన్‌షిప్‌లను సైతం విజయవంతంగా నిర్వహించారు. గౌరవాలు, గుర్తింపులువండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఐ-రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి గుర్తింపులు పొందిన కేశవ్ గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అభినందనలు వెల్లువఈ అవార్డు నేపథ్యంలో గల్లా ప్రకాష్ రావు, రూపస్ పాల్, మాస్టర్ అశోక్, శ్రీనివాస్ చారి, శివ కుమార్ యాదవ్, అవినాష్ తదితరులు కేశవ్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.

# ప్రొఫెసర్ మసూద్ రెడ్డి కన్నుమూత.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ కి చెందిన శివారెడ్డి రంగనాయకమ్మకు 1935లో మసూన్ రెడ్డి జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శివన్న గూడెంలో ఇంటర్మీడియట్ హైదరాబాదులో వివి కళాశాల డిగ్రీ నిజాం కళాశాల పూర్తి చేశారు. ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా గొప్ప పాలన అధ్యక్షుడిగా పనితీరు కనబరిచారు ఓయూ సోషల్ సైన్స్ సు డిన్ గా వ్యవహరించారు. రాజనీతి శాస్త్రం లో గొప్ప బోదకడిగా పేరుపొందిన ఆయన వివిధ దేశాల్లో నిర్వహించిన సెమినార్లలో పాల్గొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కవి అందె శ్రీ తో పాటు రాష్ట్ర కళాకారులకు మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన ధూంధాం కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేశారు ఆయన భార్య విమల ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మసూద్ రెడ్డి ముత్తి పట్ల బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తో పాటు పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే ఓయూ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సులేమాన్ సిద్ధికి ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కంచె ఐలయ్య తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈసీ ప్రొఫెసర్ గంట చక్రపాణి తదితరులు ఆయన నివాసానికి వెళ్లి భౌతికయం వద్ద నివాళులర్పించారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని,సద్వినియోగం చేసుకోండి.



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

మినిస్టరీ ఆఫ్ టెక్స్టైల్స్ వారి ఆద్వర్యంలో 15 నుండి 45 సంవత్సరాల మహిళలకు మరియు యువతులకు( 2) నెలల పాటు ఉచిత టైలరింగ్ శిక్షణాతరగతులకొరకు అడ్మిషన్లుప్రారంభంకానున్నాయనీ మినిస్టర్ ఆఫ్ టెక్స్ టైల్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బోయ వరలక్ష్మిమీడియాకుతెలియజేశారు.శిక్షణ కాలం అనంతరం,కేంద్రప్రభుత్వం వారిచే సర్టిఫికేట్ ఇవ్వబడుననీ, పూర్తి వివరములు కొరకై ఎస్ వి ఎం డీగ్రీకాలేజీరెండవ ఫ్లోర్ భీంనగర్,క్రిష్ణవేణి చౌక్,గద్వాలసెల్7780771600,9701854055 నెంబర్ లను సంప్రదించ వలసిందిగా,అడ్మిషన్లు కొరకుఈక్రిందిదృవపత్రాలజిరాక్స్,లను(2సెట్స్) ఆదార్ కార్డురేషన్ కార్డుల దృవీకరణ పత్రంపాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ 2 లను కళాశాలవర్కింగ్ సమయంలోనుఅందజేయవలసిందిగామేనేజింగ్ డైరెక్టర్,బోయవరలక్ష్మి తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పల్లె పల్లె కు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు

## ప్రజా పాలనలో అభివృద్ధి వైపు గ్రామాలు



గండీడ్ జూలై 23 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే %ఛ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు.వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.రెడ్డిపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును. ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి మెంబర్ నరసింహారావు, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, దస్తయ్య, రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల కృష్ణయ్య, బీస్ కృష్ణారెడ్డి, రఘురాం రెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, భగవంతు రెడ్డి, పిట్ల లింగయ్య, గాజుల అంజిలయ్య, దోమ గోవర్ధన్ రెడ్డి, సెల్ఫోన్ సాయిలు, గాజుల గోపాల్ డబ్బా, గాజుల మల్లప్ప, పిట్ల నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేదల కోసం అల్లాహ్ పంపించిన గొప్ప నాయకుడు పల్లా

## పేదలకు ఇండ్లు ఇప్పిచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు



ప్రజా గొంతుక/జనగామ జనగామ పట్టణంలో అన్ని వార్డులో మరియు నియుజవర్గం లో లబ్దిదారులకు ఇందిరమ్మఇండ్ల పట్టాలు ఇప్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి యూత్ నాయకులు ఎండి అన్వర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించిన ఆరోగ్య ప్రదాత ... జనగామ ప్రజలకు ఏ ఆపద అన్న అని పిలిచిన నేను ఉన్న అని వెన్ను తట్టే గొప్ప నాయకుడు మా పల్లా రాజేశ్వరెడ్డి ..తెలంగాణ లోనే మీలాంటి గొప్ప నాయకుడిని , ఎమ్మెల్యే ని చూడలేదు.. మీరు మా ఆ నియోజకవర్గనికి ఆ అల్లాహ్ పంపించిన గొప్ప నాయకుడు.. మీరు నూరేళ్లు చల్లగా ఉండాలి అని ..మీరు త్వరగా కొలుకోవలి అనిఆఅల్లానిప్రార్థిస్తున్నాను..ప్రజలకు మీ సేవలు ఎంతో అవసరం మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలి అని జనగామప్రజలుకోరుకుంటున్నారు , అని ..అల్లాహ్ ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లవేళలా మీకు మీ కుటుంబానికి ఉండాలని కోరుకుంటున్నామ అని , మరియు జనగామ నియోజకవర్గ%శీ% లో ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకునేలా ప్రభుత్వం నుండి సొంత ఇల్లు కలని నెరవేర్చిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఎండి అన్వర్, ఎండి జహంగీర్, ఐయూబ్, రాజు, దిలీప్ లు కలిసారు.

## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 23 (ప్రజాగొంతుక) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. నందినగర్ లోని ఆయన నివాసం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ 49వ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా కలిసి విష్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ దంపతుల ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. కేటీఆర్, ఆయన భార్య శైలిమతో కూడిన గీసిన చిత్ర పటాన్ని చూసి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని, విశ్వనగరం గా మార్చారని కొనియాడారు. పేదల కోసం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంతో అండగా నిలిచారని గుర్తు చేశారు. తన జన్మదినం సందర్భంగా ఖర్చులు పెట్టకుండా.. గిఫ్ట్ లు తనకు ఇవ్వొద్దని, అదే డబ్బులతో పేదలకు సహాయం చేయాలి అని పార్టీ నేతలకు సూచించారని తెలిపారు. తాను సైతం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో పాల్గొని అందరికి ఆదర్శంగా నిలిచారాని చెప్పారు. పార్టీ నేతలు సైతం పేదలకు సహాయం చేస్తూ అండగా నిలవాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, పేదలకు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు. రానుంది భారాస ప్రభుత్వమేనని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ లెక్కింపు .



ప్రజా గొంతుక /మల్యాలమల్యాల మండలం ముత్యంపేట -కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానం నందు టి. శ్రీకాంతా రావు, కార్యనిర్వహణాధికారి %ఛ% ఉప కమీషనర్ ఆధ్వర్యములో బుధవారము రోజున శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే (12) హుండీలు (53 )రోజులకు గాను విప్పి లెక్కించగా హుండీ ఆదాయము రూ? 01,10,03,402/- లు సమకూరాయి. మిశ్రమ వెండి, బంగారాము తిరిగి బ్యాగ్ లో వేసి సీల్ చేసి హుండీలో భద్రపరచనైనది. విదేశీ కరెన్సీ (61) వచ్చాయి.హుండీ లెక్కింపు కు రాజమోహిని, పరిశీలకులు దేవాదాయ శాఖ జగిత్యాల పర్యవేక్షించారు. ఈ లెక్కింపు కార్యక్రమం లో పర్యవేక్షకులు దేశిని సునీల్ కుమార్, నీల చంద్రశేఖర్, గుండి హరిహరనాథ్ , టి. కమీందర్, స్వానాచార్యులు, ఆలయ సిబ్బంది, ఏ.ఎస్.ఐ, మహిళాకానిస్టేబుల్, హోంగార్డ్స్, బ్యాంక్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ... యువకుడు



ప్రజా గొంతుక/మల్యాలమల్యాల మండల కేంద్రానికి చెందిన మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమావగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పొనగంటి గౌతమ్ వెంటనే స్పందించి ఆస్పత్రికి వెళ్ళి రక్తదానం చేశారు.

## మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా

# గుర్రాల నాగరాజు

ప్రజా గొంతుక/మోటకొండూరుయాదాద్రి భువనగిరి జిల్లా,



మోటకొండూరు మండలం లోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు .ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



# క్రీడాకారిణిలను అభినందించిన కలెక్టర్...

నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన జనగామ విద్యార్థినిలు..

ప్రజా గొంతుక జనగామతమిళనాడులో ఈనెల 17 నుండి 20 వరకు జరిగిన సౌత్ జోన్ నేషనల్ నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలో తెలంగాణ జట్టు టైటిల్స్ సొంతం చేసుకొని సత్తా చాటారు.అందులో ఐదుగురు క్రీడాకారిణిలు.. జోషిత సునయన, అర్చన, వైష్ణవి,శ్రుత కీర్తి, అక్షయ మన జనగామ జిల్లాకు చెందిన వారు కావడం అభినందనీయమని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి. వెంకట్ రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, మరియు కోచ్ రవికుమార్ పాల్గొన్నారు



# అన్ని గ్రామాలలో పోటీ చేస్తాం ...

## కేంద్ర పథకాలే బిజెపి అభ్యర్థులను గెలిపిస్తాయి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో బిజెపి మండల అద్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి పాల్గొని ప్రసంగించడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...బిజెపి నాయకత్వాన్ని తెలంగాణ లో కోరుకుంటుంది అన్నారు బచ్చన్నపేట మండలం బిజెపి మోడీ దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపించే విధానం ఢిల్లీ నుండి గల్లీ వరకు ప్రజలు చూస్తున్నారు బిజెపి ని కోరుకుంటున్నారు అన్నారు. బచ్చన్నపేట మండలం లోని ప్రతి వార్డ్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ అన్ని స్థానల్లో బిజెపి పోటీ చేస్తుంది అన్నారు .కేంద్రం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త పని చేయాలి అన్నారు ప్రజా సమస్యలపైన పోరాటం లో బిజెపి ముందు ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ బేజాడి సిద్దులు,సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, చిరంజీవి, శ్రీకాంత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మిన్నలాపురం జలంధర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు నీల కనకయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు రమేష్, ప్రవీణ్,చక్రపాణి బీజేవైఎం ఉపాధ్యక్షులు గణేష్ బూతు అధ్యక్షులు భాస్కర్, దాసారం భాస్కర్, సిద్దులు మరియు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.